నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 09, మే 2023 | 16 పేజీలు






2లో...

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**తిప్పర్తి, మే 08, ప్రభాతవార్త:** తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎంత పరిమాణంలో కొనుగోలు చేశారని టాబు ఎంట్రీలు, చెల్లింపులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తిప్పర్తి మార్కెట్



# సంక్షోభంలో మామిడి రైతులు

అకాల వర్షాలకు మంగు వచ్చిన మామిడి కాయలు

గిట్టుబాటు ధర లభించని వైనం

నష్టపోయిన మామిడి రైతులు

పరిహారం చెల్లించాలని డిమాండ్

**నడిగూడెం, మే 8 ప్రభాతవార్త**

ప్రతి ఏటా మామిడి రైతులు ఏదో ఒక కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. మామిడి తోటల సాగు వద్దనుకుంటూనే మరోవైపు భగవంతుడిపై భారం వేసి కాలం కలిసి రాకపోతుందా అనే ఆశతో ముందడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు, ఈదురుగాలులు మామిడి రైతులను అగాధంలోకి నెట్టివేస్తున్నాయి. ఏమి చేయాలో అర్థం కాక లబోదిబోమంటున్నారు. ఏప్రిల్ నెలాఖరు నుండి ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ఈదురుగాలులు వీచడం, అకాల వర్షాలు కురవడం మామిడి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. అప్పుల బారిన పడ్డారు. ప్రధానంగా కౌలు రైతుల పరిస్థితి ఆగమ్యగోచరం, వర్ణనాతీతం. పగబట్టినట్లుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు కురవడం మామిడి రైతులను కుదేలు చేశాయి. ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలగా అకాల వర్షాలకు మామిడి కాయలకు మంగు వచ్చింది. దీంతో మార్కెట్‌లో



2 లో..



8లో...

## సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు (ముఖ్యమంత్రి కప్) సీఎం కప్ టోర్నమెంట్ మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో క్రీడల నిర్వహించడం జరుగుతుందని,

# టెక్సాస్‌లో కాల్పుల కలకలం

## నేరేడుచర్ల యువతి మృతి

### పాత నేరేడుచర్లలో విషాదఛాయలు

**నేరేడుచర్లటౌన్ మే 8 ప్రభాతవార్త :** అమెరికాలోని టెక్సాస్‌లో శనివారం జరిగిన కాల్పుల్లో నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని పాత నేరేడుచర్లకు చెందిన తాటికొండ ఐశ్వర్య (27) మృతి చెందింది. నేరేడుచర్ల మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తాటికొండ రామనర్సింహారెడ్డి చిన్న కుమారుడు రంగారెడ్డి జిల్లా కమర్షియల్ కోర్టు జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తాటికొం డ నర్సిరెడ్డి కుమార్తె ఐశ్వర్య అమెరికా టెక్సాస్‌లోని గల్లాస్ అలేన్ ప్రీమియర్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక అగంత కుడు వచ్చి కాల్పులు జరపగా 9 మంది మృతి చెందారు. వీరిలో ఐశ్వర్య ఒకరు. ఐశ్వర్య హైద్రాబాద్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎంఎస్ విద్యకోసం అమెరికా వెళ్లింది. విద్య పూర్తయిన తర్వాత పర్‌ఫెక్ట్ జనరల్ కాంట్రాక్టర్స్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పని చేస్తుంది.



2 లో..



8లో...

## అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం లిప్

6 నుండి 9వ తరగతి విద్యార్థులకు

తొలిమెట్టు మాదిరిగానే లిప్

వచ్చే విద్యా సంవత్సరం అమలుకు చర్యలు

# సంక్షోభంలో మామిడి రైతులు

(మొదటి పేజీ తరువాయి..)

ఆరుగాలం కష్టించి మామిడి తోటలు సాగు చేయగా ఎకరానికి 3-4 టన్నులు మామిడి దిగుబడి వచ్చింది. దిగుబడి ఆశాజనకంగా ఉందని సంతోష పడిన రైతులకు అకాల వర్షాలు, ఈదురుగాలులు నిరాశను మిగిలా్చయి. ఒక వైపు మామిడి కాయలు నేలరాలి దెబ్బతినగా మరో వైపు మంగు రావడంతో మార్కెట్‌లో ధర పడిపోయింది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయిందని మామిడి రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. టన్ను మామిడి కాయల ధర మార్కెట్‌లో రూ. 20 - 25 వేలు మాత్రమే పలుకుతుంది. అకాల వర్షాలకు ముందు టన్ను మామిడి కాయల ధర రూ. 40 వేలు పలికింది. కొందరు రైతులు మార్కెట్‌లో అమ్మారు. అకస్మాత్తుగా సంభవించిన అకాల వర్షాలు, ఈదురుగాలులకు ఒక్కసారిగా ధర పడిపోవడంతో రైతులు విలపిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలయ్యామంటున్నారు. ఎకరానికి ఈ ఏడాది మామిడి రైతులు రూ. 20-30 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేశారు. డిసెంబర్, జనవరిలో పూత వచ్చింది. ఫిబ్రవరి, మార్చిలో మామిడి దిగుబడి రావాల్సి ఉంది. ఈ క్రమంలో వాతావరణంలో మార్పు ఫలితంగా మామిడి తోటలకు తెగుళ్లు, పురుగు సోకంది. వాటి నివారణకు ఒక్కొక్క రైతు ఐదు నుండి ఆరుసార్లు మందులను పిచికారీ చేశారు. మామిడి కాయలను నిలిపేందుకు నానా అవస్థలు పడ్డారు. అదనపు పెట్టుబడి కూడా పెట్టారు. అయినప్పటికీ అకాల వర్షాలు, ఈదురుగాలులు రైతులను నట్టేట ముంచాయి. నష్టాల వైపు మళ్లించాయి. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో తీవ్రంగా మంచు కురవడంతో సదరు వాతావరణ పరిస్థితులు మామిడి తోటల రైతులను నష్టాల బాట వైపు మళ్లించాయి. ఇదిలా ఉండగా కౌలు రైతులు మరింత తీవ్రంగా నష్టపోయారు. గత సంవత్సరం ఎకరానికి రూ. 40 వేల వరకు కౌలు ఉంది. ఈ ఏడాది మామిడి చెట్ల వయస్సు ప్రకారం రూ. 60 వేల వరకు కౌలు పెంచారు. లాభాలు గడించవచ్చని ఆశించిన కౌలు రైతులకు నిరాశే మిగిలింది. వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు, ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలి మంగు రావడంతో గిట్టుబాటు ధర లభించకపోవడంతో నష్టపోయారు. ఎక్కువగా రైతులు హైద్రాబాద్ మార్కెట్‌కు మామిడికాయలను తరలిస్తుంటారు. ఈసారి మాత్రం గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఉన్న రేటుకే అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మామిడి రైతులకు ప్రభుత్వం భీమా సౌకర్యం కూడా కల్పించింది. పంట నష్టం జరిగినప్పుడు పరిహారం మంజూరు కాకపోవడంతో రైతులు భీమా కూడా చేసేందుకు ముందుకు రావడం లేదు. బీమా సౌకర్యం రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే నాధుడే కరువయ్యారు. భీమా కట్టిన వారికి నష్టపరిహారం రాకపోవడంతో ప్రయోజనం లేకుండా పోతుంది. మామిడి తోటల సాగుపై రోజు రోజుకు రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలపై మామిడి రైతులు దృష్టిసారిస్తున్నారు. మామిడి తోటలను నరికివేసి వరి, మెట్ట పంటల సాగుకు సమాయాత్తం అవుతున్నారు. ప్రతి ఏటా మామిడి తోటల సాగు విస్తీర్ణం తగ్గుతుంది. అకాల వర్షాలు, ఈదురుగాలులకు మామిడి రైతులు నష్టపోయినందున ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని పలువురు రైతులు కోరుతున్నారు. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. భీమా సౌకర్యంపై అవగాహన కల్పించి రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు పండ్ల తోటల రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

### కౌలు రైతులను ఆదుకోవాలి: రైతు, ఎం. నర్సింహారావు



ఈ ఏడాది మామిడి తోటలను కౌలుకు తీసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు, ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలి, మంగు వచ్చి గిట్టుబాటు ధర లభించలేదు. మార్కెట్‌లో ధరలు పూర్తిగా పడిపోయాయి. లక్షల రూపాయలు వెచ్చించి మామిడి తోటలను కౌలుకు తీసుకున్న రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. ఎకరానికి రూ. 50 వేలు ప్రభుత్వం పరిహారం మంజూరు చేయాలి. ఎన్ని ఎకరాల్లో పండ్ల తోటలు నష్టపోయారో అంచనా వేసి అందుకు అనుగుణంగా పరిహారం విడుదల చేయాలి. ప్రభుత్వం మామిడి తోటల రైతులను ఆదుకునేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టారు.

# సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

సీఎం కప్ క్రీడల నిర్వహణలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. జిల్లా స్థాయి కమిటీల చైర్మన్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఏసీపీ వెంకట్‌రెడ్డి, కోవైస్ చైర్మన్ అడిషనల్ కలెక్టర్ (ఎల్బీ) దీపక్ ధివారీ కన్వీనర్ డైవైఎస్‌వోకే ధనంజనేయులు సెక్రటరి స్టాలిన్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.ఏ.భారతి, ఇండస్ట్రీస్ ముఖ్య నిర్వహణ అధికారి, జడ్పీ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే సీఎం కప్ క్రీడలను ప్రతి గ్రామం నుండి 15 నుండి 36 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులకు అన్ని వర్గాల వారు పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీనిలో ముఖ్యంగా యువత ఎక్కువగా పాల్గొని క్రీడాకారులను పాల్గొనే విధంగా చూడాలని స్వచ్ఛంద సంస్థలన్ని కూడా పాల్గొని క్రీడలను మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో విజయవంతం చేయాలని క్రీడాకారులను కోరారు. మండల స్థాయిలో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు 1.అథ్లెటిక్స్ (పురుషులు/మహిళలు), 2.పుట్బాల్ (పురుషులు), 3.కబడ్డీ (మహిళలు/పురుషులు), 4.ఖోఖో (మహిళలు/పురుషులు), 5.వాలీబాల్ (మహిళలు/పురుషులు) పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు, జిల్లా స్థాయిలో తేదీ 22 నుండి 24వ తేదీ వరకు మే నెలలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర), భువనగిరి నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో 11 విభాగాలలో అనగా అథ్లెటిక్స్ (మహిళలు/పురుషులు), పుట్బాల్ (పురుషులు), 3.కబడ్డీ (మహిళలు/పురుషులు), 4.ఖోఖో (మహిళలు/పురుషులు), 5.వాలీబాల్ (మహిళలు/పురుషులు), 6.బ్యాడ్మింటన్ (మహిళలు/పురుషులు), 7.బాస్కెట్‌బాల్ (మహిళలు/పురుషులు), 8.బాక్సింగ్ (పురుషులు), 9.హ్యాండ్‌బాల్ (మహిళలు/పురుషులు), 10.స్విమ్మింగ్ (మహిళలు /పురుషులు), 11.రింజలింగ్ (పురుషులు) పోటీలు నిర్వహింపబడునని తెలియజేశారు. ప్రతి గ్రామం నుండి పైన తెలిపిన క్రీడల్లో 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల గల పురుషులు/ మహిళలు పాల్గొనవచ్చునని, మండల స్థాయిలో జరిగే పోటీలను మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుందని, మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని అన్నారు. మండల స్థాయిలో మండల కమిటీ వారు తెలంగాణ క్రీడా ప్రాంగణం కానీ, హై స్కూల్‌లలో కానీ, గురుకుల స్కూల్‌లలో కానీ ఈ పోటీలు నిర్వహిస్తారని, మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ఫిజికల్ డైరెక్టర్‌లు లేదా పీ.ఈటెలతో సహా జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపిస్తారని అన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు సంబంధిత మండలంలో మెరిట్ సర్టిఫికేట్‌ని, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికేట్‌లను అందిస్తారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఆసక్తి గల యువ క్రీడాకారులు మండల స్థాయి/ జిల్లా స్థాయి/ రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో జరిగే క్రీడల నిర్వహణకు సంబంధిత జిల్లా అధికారులకు దిశా నిర్దేశ్యం చేశారు.

# టెక్సాస్‌లో కాల్పుల కలకలం

(మొదటి పేజీ తరువాయి..)



ఉన్నత చదువుల కోసం వెళ్లిన ఐశ్వర్య షాపింగ్‌మాల్‌లో ఊహించని వి ధంగా అకస్మాత్తుగా అగంతకుడు జరిపిన కాల్పుల్లో ఐశ్వర్య గురు్త పట్టలేని విధంగా మృతి చెందింది. చేతివేళ్ల ము ద్రల ఆధారంగా ఆమెను అక్కడి పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రస్తుతం ఐశ్వర్య తల్లిదండ్రులు హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఐశ్వర్యకు సోదరుడు శ్రీకాంత్‌రెడ్డి ఉ న్నారు. ఆమె మృతదేహాన్ని తెపి ్పంచేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నిస్తున్నారు.

### ఎంపి ఉత్తమ్ సంతాపం ....

అమెరికా టెక్సాస్‌లో షాపింగ్‌మాల్‌లో జరిగిన కాల్పుల్లో నేరేడుచర్లకు చెందిన తాటికొండ ఐశ్వర్య మృతి చెందటం విచారకరమని నల్లగొండ పార్లమెంట్ సభ్ యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఐశ్వర్య కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అక్కడి ప్రభుత ్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఐశ్వర్య మృతదేహాన్ని త్వరితగతిన స్వస్థలానికి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)



యార్డుతో పాటు మండలంలో ఉన్న పిఎసిఎస్ సెంటర్లు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ఇటీవల లారీల కొరత ఉండడంతో ధాన్యం నిల్వలు ఉండడంతో లారీల కొరత లేకుండా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం టాక్టర్లతో రైతులు మిల్లులకు సీరియల్ ప్రకారం ఎగుమతులు చేసుకోవచ్చని ప్రభుత్వమే కిరాయి చెల్లిస్తుందన్నారు. మార్కెట్ యార్డులోనే కలెక్టర్ రెండు గంటల పైగా ప్రతి సెంటర్‌కు లారీలు పంపి నిలిచిపోయిన ధాన్యాన్ని వెంట వెంటనే పనులు వేగవంతం కావడంతో రైతులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డివో జయచంద్రారెడ్డి, సివిల్ సప్లై డిఎం నాగేశ్వర్‌రావు, డిఆర్‌డిఓ పిడి కాళిందిని,జిల్లా ఇంచార్జి సహకార అధికార శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణయ్య, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, సర్పంచ్ రొట్టెల రమేష్, ఎంపిటిసి 1పల్లె ఎల్లయ్య వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం లిప్

**నడిగూడెం, మే 7 ప్రభాతవార్త**

ప్రాథమిక పాఠశాల దశ విద్యకు పునాది. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించినప్పుడే నాణ్యమైన విద్య సాకారమవుతుంది. కరోనా నేపథ్యంలో ఆ తరువాత పరిస్థితులను గమనిస్తే విదా ్యర్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పడిపోయాయి. చదవడం, రాయడంలో వెనుకబడ్డారు. కారణాలను వెతికితే కరోనాతో విద్యా సంస్థలు మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులే కారణమని తేటతెల్లమైంది. చదవడం, రాయడంలో వెనుకబడితే చదువులో రాణించడం, నైపుణ్యాలను పె ంపొందించుకోవడం కష్టసాధ్యం. వీటిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని 2022-23 విద్యా సంవత్సరం ఆగస్టులో ప్రారంభించింది. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు తొలిమెట్టు అమలు చేశారు. ఆయా తరగతుల్లో విద్యారు ్థల కనీస సామరా ్యథలపై దృష్టిసారించి భోదన, అభ్యసన క్రపణాళికలను రూపొందించి అమలు చేశారు. విద్యా లక్ష్యాల సాధనకు గాను ప్రాథమిక స్థాయిలో సరైన భాషా నైపుణ్యాలను అభ్యసించినపు ్పడే విద్యార్థులు ప్రాథమిక, ఉన్నత స్థాయిలో నైపుణ్యాలను సాధించగలుగుతారు. 2021 నేషనల్ అచీవ్‌మెంట్ ఫలితాలు సుమారు 70 శాతం మంది విద్యార్థులు భాషా సముపార్జనలో తక్కువ స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టింది.

గత విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత ్వం మరో అడుగు ముందుకేసి 6-9 తరగతుల విద్యార్థుల్లో కూడా అభ్యసన సామర్థ్యాల పెంపుకై తొలిమెట్టు మాదిరిగానే లిప్(లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం) కార్యక్రమాన్ని 2023-24 విదా ్య సంవత్సరంలో అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో పాఠశాల విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 6 నుండి 9వ తరగతి విద్యార్థులు చదవడం, రాయడంలో సామర్థ్యాలు తక్కువగా ఉన్నట్లు గుర్తి ంచి లిప్ కార్యక్రమం ద్వారా సామర్థ్యాలు పెంచేలా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా ఈ కార్యక్రమంపై హైద్రాబాద్‌లో నిఆపుణులకు శిక్షణ ఇచ్చిన అనంతరం మండల, జిల్లా స్థాయిల్లో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించనున్నారు. లెర్నింగ్ ఇ ంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం అమలుకు సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు చర్యలు తీసుకుంటారు.

సూర్యాపేట జిల్లాలో 84 ప్రాథమికోన్నత, 234 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కరోనా సమయంలో ఆన్‌లైన్ తరగతులకే విద్యార్థులు పరిమితమయ్యారు. చదవడం, రాయడంలో వెనుకబడి ఉ ండడంతో లిప్ ద్వారా సామర్థ్యాల పెంపుకు కృషి చేయనున్నారు. తొలిమెట్టు మూడేళ్ల పాటు నిర్వహించాలని నిర్ణయించిన అమలు చేస్తున్నట్లుగానే లిప్ కూడా అదే రీతిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.

ముందుగా ఏ ఏ సబ్జెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో తక్కువ సామర్థ్యాలు కలిగి ఉన్నారు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని లెర్నింగ్ ఇం ప్రూవ్‌మెంట్ ప్రోగ్రా ంను వచ్చే విద్యా సంవత్సరంలో అమలు చేసుకుందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమలుకు చర్యలు చేపడతామని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది.

ఇప్పటికే కొన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతుండగా వచ్చే విద్యా సంవత్సరంలో మరి కొన్ని కార్యక్రమాలను అమలు చేయనున్నారు. విద్యార్థులకు వర్క్‌బుక్స్, నోట్ పుస్తకాలను కూడా వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఉచితంగా అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విద్యాభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

# కుల గణన చేపట్టి బిసిలకు న్యాయం చేయాలి

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



బిసిల కుల గణన చేసి బిసిలకు న్యాయం చేయాలని బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. కుల గణాంకాలపై పాట్నా హైకోర్టు స్టే ఇచ్చిన సందర్భంగా తిరుమలగిరి మండలంలో సోమవారం బిసి సంక్షేమ సంఘం ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కుల గణన 2021 సంవత్సరంలో జరపాల్సిన వెనకబడిన కులాల జనాభా లెక్కల సేకరణలో భాగంగా దేశంలో కరోనా కారణంగా పలు దఫాలుగా కేంద్రం వాయిదా వేసుకుంటూ ఆయా రాష్ట్రాలకు గణాంకాలను సేకరించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెప్పుతుందని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రతిపక్ష, ఓబిసి నాయకులతో కలిసి ప్రధానమంత్రి మోడీని కుల గణాంకాలు చేపట్టాలని కోరారని చెప్పారు. కుల గణాంకాలు చేయకపోవడం వల్ల భారతదేశంలో 2663 బిసి కులాలు ఉన్నాయని దేశ జనాభాలో బిసి కులాలు 52 శాతంగా ఉన్నట్లు చెబుతున్నారు. కాని రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాలలో వెనకబడి పోతున్నారని చెప్పారు. విపి మండల్ కమిషన్ సిఫార్సుల మేరకు 1990లో అప్పటి ప్రధానమంత్రి వి.పి.సింగ్ ఎంతో పట్టుదలతో కేంద్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగ విషయాలలో 27 శాతం రిజ ర్వేషన్ అమలు చేస్తుందన్నారు. అంటే 1990 సంవత్సరం లో ముందు వరకు ఎటువంటి రిజర్వేషన్లు అమలు కాలేదని అన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు అశోక్, లింగయ్య, ఉపేందర్, బ్రహ్మం, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం లోడు లారీ డ్రైవర్లకు డబ్బులు ఎవరు ఇవ్వోద్దు

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో పిఏసిఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ రమణరెడ్డి పరి శీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించే రైతులు లారీ డ్రైవర్లకు ఎవరికి డబ్బులు ఇవ్వోద్దని సూచించారు. నిర్వాహకులు ఎక్కువ తూకం వేసిన నిర్వాహకులపై చర్యలు ఉంటాయని తెలిపారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలిగిన నేరుగా తమకు కలిసి సమస్యలు చెప్పితే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. కేంద్రాల వద్ద టెంట్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపిడిఓ ఉమేష్‌చారి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలు

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మంలంలోని అన్ని గ్రామాల నుంచి, మండల కేంద్రంలో ఈ నెల 15 నుంచి మూడు రోజుల పాటు చౌటుప్పల్ మినీ స్టేడియంలో చీఫ్ మినిస్టర్ కప్-2023 భాగంగా స్త్రీ, పురుషులకు ఐదు విభాగాల్లో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుంతుందని ఎంపిడిఓ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీ ఉన్నత పాఠశాల పిడి,పిఇటిల పర్యవేక్షణలో ఈ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలపొందిన విజేతలను జిల్లా స్థాయిలో జరగబోయే క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. క్రీడాల్లో పాల్గొనే క్రీడాకరులు తమ జట్ల పేర్లను ఆధార్ దృవీకరణతో గ్రామ పంచాయతీ కార్యదర్శుల వద్ద ఈ నెల 12వ తేదీలోగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

## 16న మారోజు వీరన్న వర్ధంతి సభను విజయవంతం చేయండి

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



ఈ నెల 16న హైదరబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కామ్రేడ్ మారోజు వీరన్న 24వ వర్ధంతిని జయప్రదం చేయాలని బహుజన్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల శ్రీనివాస్ కోరారు. సోమవారం నాడు మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 16 నుండి 31 వరకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో అమరవీరులను స్మరిస్తూ జరిగే సభలను జయప్రదం చేయాలని కోరారు. పోట్లాడి నిలబడిన కర్విరాల కొత్తగూడెంలో జన్మించిన మారోజు వీరన్న అమరత్వం రమణీయమైనదని అన్నారు. దేశంలో విప్లవం విజయవంతం కావాలంటే కుల వర్గ జమిలి పోరాటాల ద్వారానే విజయవంతం అవుతుందని వెలుగెత్తి చాటిన వ్యక్తి కామ్రేడ్ వీరన్న పూలే అంబేద్కర్ అన్నారు. కమ్యూనిస్టులను ఐక్యం చేస్తూ వీరన్న చూపించిన మార్గాలను, ఆశయాలను కొనసాగిస్తూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఫీ, యాదగిరి, నర్సింహ, మారయ్య, అవిలయ్య, వెంకటమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరికి అందించాలి

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*



భారతదేశంలోని ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగ గ్రంథంపై సంపూర్ణ వగాహన కల్పించడంతో పాటు ఉచింగా పంపిణీ చేయాలని కోరుతూ డిఎస్‌పి ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి నాయకులు గాలయ్య, బిఆర్.సాయికుమార్, యు.నరేష్, వినోద్, నరేందర్, మహేష్, నరేష్, శ్రీకాంత్, సాయి తదితరులున్నారు.

## గడప గడపకు బిఆర్ఎస్

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



గడపకు గడపకు బిఆర్ఎస్ పథకాలను తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల, మున్సిపాల్టీ బూత్‌స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లినప్పుడు తెలియజేసి బూత్‌ల వారిగా పార్టీని పటిష్టం చేయాలని అన్నారు. మండల, మున్సిపాల్టీలోని అన్ని బూత లలో పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురు గొమ్ముల స్నేహలత, బిఆర్ఎస్ నాయకులు దూపటి రవిందర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపాల్టీ కౌన్సిలర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, మున్సిపాల్టీ వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రాములు కుటుంబానికి ఆర్థికసాయం

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాటిపాముల రాములు కుటుంబానికి వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న రూ.50 వేల చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దశదిన కర్మలో పాల్గొని సోమన్న మాట్లాడుతూ రాములు కుటుంబానికి అన్ని వేళలో అండదండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెఏసి అధ్యక్షులు చెవిటి వెంకన్న, ఎర్ర మొగులయ్య, ఎర్ర యాదగిరి, చింతకుంట్ల పరమేష్, మందుల రాము, వెలుగు అంజయ్య, పేరాల దయానంద్, కృష్ణ, తాటిపాముల శ్రీను, సందీప్, ప్రేమ్, రవి, శ్రీను, ఎర్ర పోషయ్య, నర్సింహ, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 'బొక్క' ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, మే 8 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం గొల్లగూడెం రగామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది అబ్దుల్లాపురం మల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సోమవారం బిఆర్ఎస్ నాయకయులు మృతుని కుటుంబాన్ని సందర్శించి పమార్చించారు. మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి సమకూర్చిన రూ.5 వేల నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార ్యక్రమంలో సర్పంచు గుండెబోయిన రమేస్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు గుండెబోయిన నర్సింహా, మాజీ సర్పంచు శనిగరం నరసింహా, వార్డు సభ్యులు పార్వతి కుమార్ తదితరులున్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి నెమురు గొమ్ముల స్నేహలత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబి రాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ వందన, సర్పంచ్ ఎర్ర శోభ శ్రీను, ఎంపిటిసి ప్రవీణ్, సిహెచ్ ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని సూరూర్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీ సభకు తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు బయల్దేరి వెళ్లారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీక మద్దతు పలకాలన్నారు. ప్రియాంక గాంధీ హాజరయ్యే సభతోనే కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నియోజకవర్గ చైర్మెన్ హఫీజ్, రంజిత్, ఉప్పలయ్య, లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సహకారం అవసరం



**హుజూర్‌నగర్‌టౌన్ మే 8 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో తనకు న్యాయవాదుల సహకారం చాలా అవసరమని అందుకు న్యాయవాదులు తనకు సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ న్యాయవాదులను కోరారు. సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో నూతన న్యాయమూర్తికి జరిగిన స్వాగత, పరిచయకార్యక్రమంలో ఆయన న్యాయవాదులను ఉదే ్ధశించి మాట్లాడారు. ప్రస్తుతం జూనియర్ సివిల్ జడ్జి కోర్డులో 8 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉనా ్నయని, అట్టి కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడానికి తనతో న్యాయవాదులు సహకరించాలని కోరారు. తనకు ఉన్న చట్టపరిధిలోని పరిమితులకు లోబడి తను న్యాయవాదులకు పూర్తిగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ మాట్లాడుతూ న్యాయపీఠానికి, న్యాయవాదుల సంఘానికి మధ్య సత్స ంబంధాలు ఉన్నపుడే న్యాయస్థానంలో కార్యకలాపాలు సక్రమంగా జరుగుతాయని తద్వారా సత్ఫలితాలు కలుగుతాయన్నారు. అటువంటి మంచి సంబంధాలను కొనసాగించడానికి తమతో న్యాయవాదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌ను, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్‌ను శాలువాలు, పూలమాలు, బొకేలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కులనాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, విజికె.మూర్తి, చల్లా కృష్ణయ్య, నట్టె సత్యనారాయణ, మాధవరెడ్డి, వట్టికూటి అంజయ్య, రమణారెడ్డి, కమతం నాగార్జున, క్రాంతికుమార్, కొట్టు సురేష్,కోలా రమాదేవి, సుంకరి ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, పిడమర్తి చంద్రయ్య, మామిడి వెంకయ్య, సైదా హుస్సే న్, వీరయ్య, నరేష్, నగేష్, జక్కుల వీరయ్య, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఛీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్

***-15 నుండి 17 వరకు మండల స్థాయిలో-22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో -28 నుండి 31 వరకు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు -మండల స్థాయిలో 5, జిల్లా స్థాయిలో 11, రాష్ట్ర స్థాయిలో 18 క్రీడలలో పోటీలు నిర్వహణ-క్రీడాకారుల ఎంపిక, నిర్వహణకు మండల, జిల్లాస్థాయి కమిటీల ఏర్పాటు***

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించి చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీలకు పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఛీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన కమిటి సభ్యులు, వివిధ శాఖల అధికారులతో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈనెల 15 నుండి పురుషులు, మహిళలకు నిర్వహించే ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లా మండల స్థాయి ఏర్పాటు చేసిన కమిటీలు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈనెల 15 నుండి 17వ తేది వరకు మండల స్థాయి పోటీలు ఈనెల 22 నుండి 24వ తేది వరకు జిల్లా స్థాయి పోటీలు, ఈనెల 28 నుండి 31 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయిలో ఖోఖో, అథ్లెటిక్స్, వాలిబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్ 5క్రీడలలో,జిల్ల స్థాయిలో ఖోఖో, అథ్లెటిక్స్, వాలిబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సి ంగ్,హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్‌వంటి 11క్రీడలలో,రాష్ట్ర స్థాయిలో 18 క్రీడలలో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మండల స్థాయి కమిటిలో చైర్మన్‌గా ఎంపిపి సభ్యులుగా జెడ్పిటిసి తహహీల్దార్, ఎంఈఓ, పోలీస్ సబ్ ఇన్స్‌స్పెక్టర్, మున్సిపల్ కమీషనర్,పిడి/పి.ఈటిలు, మెంబర్ కన్వీనర్‌గా ఎంపిడిఓలు ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా ఎస్.పి. వైస్ చైర్మన్‌గా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కో వైస్ చైర్మన్‌గా, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ కన్వీనర్‌గా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి జిల్లా విద్యాధికారి పరిశ్రమల శాఖ,జి.యం,మున్సిపల్ కమీషనర్, జెడ్పిటిసి ఈఓ గృహ నిర్మాణశాఖ పిడి/డిపిఆర్ఓ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఇందులో పాల్గొనదలచిన వారి వయస్సు 15 నుండి 36 సంవత్స రాల మధ్య ఉన్నవారిని మాత్రమే గుర్తించాలనే నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. క్రీడలను నిర్వహించడానికి జిల్లాలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలతో పాటు గురుకులాలు, కెజిబివి, సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలోని క్రీడా మైదానాలను సిద్ధం చేయాలన్నారు. క్రీడలను సజావుగా నిర్వహించడానికి పిఈటీలను నియమించాలని క్రీడలు పురుషులు, మహిళలకు నిర్వహిస్తున్నందున మహిళా అధికారులను మహిళా పిఈటిలను కూడా నియమించాలని సూచించారు. ఎటువంటి సంఘటనలకు తావు లేకుండా సజావుగా క్రీడలు నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని, ఇందుకొరకు అధికారులను, ప్రజాప్రతినిధులు కలిసి సభ్యులుగా జిల్లా, మండల స్థాయి కమిటిలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో యువజన, క్రీడల శాఖ మంత్రి చైర్మన్‌గా, స్పోర్ట్స్ అధారిటీ తెలంగాణ చైర్మన్ కో చైర్మన్‌గా యూత్ అడ్వాన్స్ టూరిజం, కల్చర్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వైస్ చైర్మన్‌గా, వివిధ హోదా గల శాఖాల అధికారులు సభ్యులుగా ఉంటారని ఆమె తెలిపారు. మండల స్థాయిలో క్రీడాకారులను గుర్తించి పోటీలను నిర్వహించాలని గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి పంపించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆడి గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆడి గెలుపొందిన వారిని వ్యక్తిగత, జట్టుగా బంగారు, రజత, కాంస్య, మూడు పథకాలు, నగదు బహుమతులను ప్రధానం చేస్తారని తెలిపారు. వ్యక్తిగత ఆటలలో భాగంగా మొదటి బహుమతి గోల్డ్ (20వేల) రెండవ బహుమతి సిల్వర్ (15వేలు), మూడవ బహుమతి కాంస్య పతకం(10వేలు) బహుకరించబడుతుందన్నారు. జట్టుగా ఆడే ఆటలలో భాగంగా మొదటి బహుమతిగా లక్ష, రెండవ బహుమతిగా రూ.75వేలు, మూడవ బహుమతిగా రూ.50వేలు బహుకరించబడుతాయని తెలిపారు. అనంతరం క్రీడలను నిర్వహించడానికి మండల,జిల్లాస్థాయిలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాలను నిర్వహించి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులకు అనుగుణంగా క్రీడలను నిర్వహించే చోట మెడికల్ క్యాంపులను నిర్వహించాలని మంచినీరు ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మండలంలోని అధికారులకు అవగాహన కలిగించేలా ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వివరించాలని జెడ్పి సిఈఓకు ఆమె సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ ప్రేమకరణ్ రెడ్డి, పరిశ్రమల శాఖ పిడి రాజ్‌కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు మే 8 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస వ్యయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా స్వయంభు శివలింగ మునకు మహన్యాస పూర్వకరుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు, సప్తహారతులు, సంకష్టహర చతుర్థి సందర్భంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, అన్నప్రసాద వితరణ, విశేషపూజలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివ విష్ణువర్ధ నశర్మ, శివధనుంజయ శర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకె ల నర్సిం హారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనా ్నరు.



## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**హుజూర్‌నగర్‌టౌన్ మే 8 ప్రభాతవార్త**

కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి స్పష్టమైన కంటి చూపు అందించాలని సదుద్దేశ్యంతో కెసిఆర్ కంటి వెలుగు పథకాన్ని తీసుకు వచ్చినందుకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర ్చన రవి కోరారు. సోమవారం 25వ వార్డులో కంటి వెలుగు శిబిరాని ్నవార్డు కౌన్సిలర్ అసా ్మనజీర్‌తో కలిసి ప్రారంభించారు. వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ సిబ్బందితో కంటి వెలుగు కార్యక్రమం తుది దశకు చేరుకున్నదన్నారు. ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిసు ్తన్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో క్యాంప్ సూపర్‌వైజర్ఇందిరాల రామకృష్ణ, డాక్టర్ సుష్మ, మల్లిక, శివ, మాధవి, వార్డ్ ఇంఛార్జ్ ముత్యాలు, సహిద్, రహీం, జానీపాషా, సహేరా, ఆశ కార్యకర్తలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## సిసి డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**హుజూర్‌నగర్ మే 8 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో రూ.3లక్షలతో సిసి రోడ్డు, రూ.1 లక్ష 50వేలతో డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వార్డు కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు పరిధిలోని అన్ని వీధుల్లో, అన్ని వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు దుండిగల నారాయణ, మల్లేష్, సీతారాములు, వెంకన్న, దొంతిరెడ్డి నవీన్‌రెడ్డి, కాంట్రాక్టర్ వేముల వెంక న్న, వార్డు సభ ్యులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ ఇంటింటికి ప్రచారం

**హుజూర్‌నగర్‌రూరల్ మే 8 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం బూరుగడ్డ, మాచవరం, గోపాలపురం గ్రామాలలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలలపై పోరాటాలు చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలను అవలంబిస్తుందనా ్నరు. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగసంస ్థలను ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేద ప్రజలపై మోయలేని భారం మోపారన్నారు. పెద్దనోట్లను రద్దు చేసి ప్రతి ఇంటికి రూ.15 లక్షలు బ్యాంకులో వేస్తానని ప్రధాని మోదీ చెప్పి మోసం చే శారన్నారు. జిఎస్‌టిని తీసుకు వచ్చి పేద ప్రజలపై భారాన్ని మోపారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత ్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గస భ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ ్వరి, ధూళిపాల ధనుంజయనాయుడు, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, అనంతు వీరబాబు, కనకయ్య, జడ శ్రీనివాస్, చిలకరాజు శ్రీను, గుండు వెంకట్వేర్లు, చనేగాని సైదులు, వాసుదేవరావులు పాల్గొన్నారు.

## భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన కార్యకర్తలు

**నకిరేకల్, మే 08, ప్రభాతవార్త:** హైద్రాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో ప్రియాంక గాంధీ పాల్గొంటున్న యువ సంఘర్షణ సభకు నకిరేకల్, కేతేపల్లి నుండి యువ సంఘర్షణ సభకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో భారీ కాన్వాయ్‌తో జెండా ఊపి బయలుదేరారు. ఈసభకు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, కేతేపల్లి ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కేతేపల్లి మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ

# మిల్లర్లు అధికారులు కుమ్మక్కు

**ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు**

**మంత్రి కనుసనల్లోనే అవినీతి**

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**సంకినేని వెంకటేశ్వరరావు**



*ఆత్మకూర్‌ఎస్, మే 8, ప్రభాతవార్త:* ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు కావస్తున్న ఒకో కేంద్రానికి 68, 60 లారీలకు పైగా ధాన్యం నిల్వ ఉందని ధాన్యం కొనుగోలు భారీ అక్రమాలు చోటుచేసు కుంటు న్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని రామోజీ తండా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఆయన మాట్లా డారు. రైతు వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రత్యేక గాని కొలువలు పత్రం గాని ఇవ్వకుండా దగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలో మార్చి 25న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సి ఉండగా నెల రోజులు గడిచాక ప్రారంభించి నాటి నుండి నేటి వరకు 10శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని ఆరో పించారు. దీని వెనుక అధికారులు మిల్లర్లు పెద్ద ఎత్తున అక్రమాలు చేస్తున్నారని దీనికి మంత్రి అంతర్గత మద్దతు ఉందన్నారు. కాంటాల్లో జాతీయ చేసి బ్లాక్ మార్కెట్లో దాన్యాన్ని కాంటాకు 13 నుండి 1700 లకు కొనుగోలు చేసి అదే ధాన్యాన్ని తిరిగి దాన్ని కొనుగోలు కేంద్రాల్లోకి తరలించి ప్రభుత్వం మద్దతు దర పొందేందుకు కుట్ర జరుగుతుందని ఆయన ఆరోపించారు. పక్క రాష్ట్రంలో బ్యాంకు గ్యారెంటీతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిల్లర్లతో కుమ్మక్కు భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడుతుందని ఆరో పించారు. అలాట్మెంట్ లేని మిల్లులు సైతం ధాన్యం అక్రమాల్లో భాగం పంచుకుంటు న్నాయని ఆరో పించారు. రామోజీ తండా గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొంత మంది రైతులు తమ ధాన్యం కాంట వేసిన కూడా ఇప్పటి వరకు కొనుగోలు పత్రాలు, ట్రక్ షీట్లు ఇవ్వడం లేదంటూ రైతులు చెబితే వెంటనే సంకినేని వెంకటేశ్వరరావు ఎమ్మార్వో పుష్పకి ఫోన్ చేసి రైతుల సమస్యలను వివరించి ధాన్యం కాంట వేసిన రైతులకు కొనుగోలు పత్రాలు, ట్రక్ షీట్స్ ఇచ్చేలా చూడాలని చెప్పారు. వీరి వెంట నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రామిరెడ్డి, కాపు రవి, కర్నాటి కిషన్, సంధ్యాల సైదులు, కరుణాకరరెడ్డి, సారయ్య, మల్సూర్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మారోజు వీరన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*తుంగతుర్తి 08 ప్రభాతవార్త*



కుల వర్గ జమిలి పోరాటాల సిద్ధాంతకర్త ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకులు మానవతా వాది మారోజు వీరన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మారోజు వీరన్న అధ్యయన వేదిక కన్వీనర్ పత్తేపురం విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధి లోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కులవర్గ జమిలి పోరాటాల సిద్ధాంతకర్త ఇండియా మానవతావాది మారోజు వీరన్న ఆశయ సాధన కోసం ఆ వేదిక నిరంతరం కృషి చేస్తుందన్నారు. మే 16న ఉదయం 10 గంటలకు గ్రంథాలయ శంకుస్థాపన కార్యక్రమంతో పాటు వీరన్న 24వ వర్ధంతి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ నకిరేకంటి విజయ్, బత్తుల వెంకన్న, బుక్కరాజు తిరుపతి, నానబోయిన వెంకన్న, మేడబోయిన వెంకన్న, సింహాద్రి, నాగరాజు, కృష్ణ, శ్రీకాంత్, యాకన్న, విజయ్, దిలీప్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంపై అవగాహన అవసరం

*ఆత్మకూర్‌ఎస్, మే 8, ప్రభాతవార్త:*



ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం అలాంటి గ్రంథం పట్ల నూటికి నూరు శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమైపోతుందని ఆత్మకూర్‌ఎస్ మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు నాగరాజు అన్నారు. దీని వల్ల ప్రజా జీవితం అన్ని రంగాలల్లో అభివృద్ధి లేక అదోగతి పాలవుతున్నారని అన్నారు. అందుకే ఈ దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రందం ఉచితంగా పంపిణీ చేయాలని ఎంఆర్‌ఓ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, మురళి, కృష్ణ, అశోక్, విఠల్, మనోజ్, సిద్ధు, మహేందర్, నాగదుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

*తుంగతుర్తి 08 ప్రభాతవార్త*



దైవ చింతనతో మానసిక ప్రశాంతతతో పాటు ప్రతి ఒక్కరిలో భక్తి భావం ఏర్పడుతుందని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో యాదవ సోదరులు జరుపుతున్న సౌనమ్మ పండుగ మహోత్సవానికి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సోదరులతో కలిసి యాదవ సంప్రదాయ బేరీలు మోగించి కటార్లతో విన్యాసం చేయడంతో యాద వుల్లో జోష్ నింపారు. వారితో కలిసి స్టెప్పులు వేశారు. ఈ కార్య క్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు రాములుగౌడ్, పులుసు యాదగిరి, నాగమల్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

*నాగారం 08 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన రైతు మేడబోయిన చంద్రయ్యకి చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివ రాల ప్రకారం రోజువారిగా మేపుకొని ఇంటికి తోలుకోస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపాడు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ కంచ లేకపోవడం వల్లనే ఎద్దు మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాని విలువ సుమారు రూ.80,000 ఉంటుందని అన్నారు.

## ఆర్థికసాయంగా బియ్యం అందజేత

*నూతనకల్ 08 ప్రభాతవార్త*

మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన కాసర్ల సోమయ్య ఇటీవల మృతి చెందాడు. తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల



తిరుమలరావు ఆధ్వర్యంలో సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పర్ల బాబు, ఎంపిటిసి ఏర్పుల నరేష్, రైతుబంధు కో ఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న, వార్డు సభ్యులు గాజుల ఉపేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ దాసరి బాబురావు, సైదులు, సుదర్శన్, కృష్ణ, కృష్ణయ్య, మల్లయ్య, చిరంజీవి, సురేష్, భిక్షం, వెంకన్న, లింగయ్య, ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

*నూతనకల్ 08 ప్రభాతవార్త*



ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో నిర్వహించిన సౌనమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావచీనను పెంపొందింపజేసుకోవాలని ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని కావున ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు తాడూరి సైదులు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సైదిరెడ్డి, గంగయ్య, వెంకన్న, లింగయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం లారీలను త్వరగా దిగుమతి చేయాలి

**అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు**



*హాలియా, మే 8, ప్రభాతవార్త:* ధాన్యపు లారీలను త్వరగా దిగుమతి చేయాలని అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. సోమవారం హాలియాలోని బాలాజీ రైస్ మిల్, కనకమాలక్ష్మి రైస్ మిల్ తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున మిల్లర్లు సహకరించాలన్నారు. రోజుకు 20 లారీలను దిగుమతి చేస్తున్నామని అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి తెలిపారు. అంతకు ముందు పెద్దవూర మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా డీఎస్‌వో వెంకటేశ్వర్లు, వజ్రతేజ రైస్ మిల్లు ధాన్యం దిగుమతులు పరిశీలించారు.

# రాజ్యాధికారం కోసం బిసిలు ఐక్య పోరాటాలు నిర్వహించాలి

*అనంతగిరి, మే 8 ప్రభాతవార్త*



రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా ఉద్యమించాల్సి తరుణం ఆసన్నమైందని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. దేశంలో 92 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలు ఐక్యత సాధిస్తే కేవలం 8 శాతం ఉన్న వర్గాలు అధికారానికి దూరం అవుతాయని, అట్టడుగు వర్గాలే అధికారాన్ని అధిరోహించాలన్న అంబేద్కర్ కన్న కలలు నిజం కావాలంటే ఇప్పటికైనా బీసీలు కళ్లు తెరచి పోరు బాట పట్టాలన్నారు. పార్లమెంట్‌లో రాజకీయ రిజర్వేషన్ సాధించేంత వరకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు మాత్రమే ఓట్లు వేసేంత చైతన్యం వచ్చే వరకు మడమ తిప్పని పోరాటం చేయాలన్నారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా దొంగరి శ్రీనివాస్‌ను యువజన విభాగం అధ్యక్షుడిగా అంకతి రమేష్‌ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకటాచారి, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం, నియోజకవర్గ అధ్యక్షు రాలు మండవ నాగమణి, నిగిడాల వీరయ్య, యరసాని నాగమణి, లక్ష్మి, ఊదర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బి సీసీ రోడ్డును ప్రారంభించిన ప్రారంభించిన ఎమ్మెల్యే

*మర్రిగూడ, మే 8 ప్రభాతవార్త*



ఎలాంటి అవకతవకలకు, లావాదేవీలు, అవినీతికి పాల్పడకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం నుండి కొండూరు రోడ్డు చౌరస్తా వరకు మంజూరైన రూ. 44.2 లక్షలతో ఆర్అండ్‌బి నిధులతో సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లకు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా సైడ్ డ్రైనేజితో సహా కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మించాలని ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తలు వహించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, దళిత బంధు జిల్లా కమిటీ డైరెక్టర్ లఫంగి నర్సింహ, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బచ్చు రామకృష్ణ, మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్, పందుల రాములు, ఆరోగ్య, నాగరాజు, చెరుకు శ్రీరాములు, రఘు, అరకోటి వెంకటేష్, డీఈ ఖాజన్‌గౌడ్, జెఈ అనిత, నర్సింహ, యాకూబ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు: మండలి చైర్మన్

*నల్లగొండ టౌన్, మే 8 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేం ద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ శాసనమండలి చైర్మన్ పదవిని తాను ధర్మబద్ధంగా నిర్వహిస్తున్నానన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తనపై, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిలపై చేసిన వ్యాఖ్యలు అం ధరహిత మన్నారు. రాజా ్యంగ చట్టాలను అనుసరిస్తూ న్యాయబద్ధంగా స్పీకర్, చైర్మన్ స్థానాలకు న్యాయం చేసు_్నామన్నారు. తనపై మాట్లాడే నైతిక హక్కు బండి సంజయ్‌కు లేదన్నారు. బండి సంజయ్ తీరు గురివింద సామెతను గుర్తు చేస్తుందన్నారు. గవర్నర్ పదవి కూడా నాన్ పొలిటికలేనని, గవర్నర్ పద విలో ఉన్న వారు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలన్నారు. చాలా రాష్ట్రాల్లో గవర్నర్లు పొలిటికల్‌గా వ్యవహరిస్తున్నారని, దాని గురించి ఎవరూ మాట్లాడడం లేదన్నారు. ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ ఘోరంగా విఫలమయ్యారన్నారు. రేవంత ్‌రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నాడని, తెలంగాణను దోచుకోవాలని ఎత్తుగడలు వేస్తున్నాడన్నారు. ప్రియాంక గాంధీ వచ్చినా, రాహుల్ గాంధీ వచ్చినా పార్టీ నేతలను ఏకం చేయడానికే తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి వచ్చే పరిస్థితి అసలు లేదన్నారు. ప్రధాని మోదీ తన స్థాయిని మరిచి కర్ణాటక ఎన్నికల్లో మాట్లాడుతున్నారన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఎన్నికల సభలో ప్రధాని మత నినాదాలు చేస్తున్నారన్నారు. కర్ణాటకలో లౌకికశక్తులు సాధించాలన్నదే మా కోరిక అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి నాయకులు

*మునగాల, మే 8 ప్రభాతవార్త*



మండల పరిధిలోని విజయరాఘవపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నియోజకవర్గ బిజెపి నాయకులు కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, భద్రంరాజు కృష్ణప్రసాద్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో పలు విషయాలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ట్రాన్స్‌పోర్టు, దిగుమతి ఖర్చులు, లారీ మామూళ్లు, అదనంగా వసూళ్లు, మిల్లుల వారు తరుగుల కింద క్వింటాలుకు 5 కెజిల చొప్పున తీస్తున్నారని వారి దృష్టికి తీసుకురాగా ఇట్టి విషయాలపై అధికారులను వివరణ కోరారు. ఈ విషయాలపై అధికారులు స్పందించి భవిష్యత్‌లో జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. బిజెపి నాయకులు ట్రాన్స్‌పోర్టు విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు.

# ధాన్యం తరుగు పేరుతో కొర్రీలు

*నడిగూడెం, మే 8 ప్రభాతవార్త*



ధాన్యం తరుగు పేరుతో మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఐకెపి కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. తరుగు పేరుతో మిల్లర్లు 4-5 కెజిలు కోత పెడుతున్నారని దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ఐకెపి కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించ డంతో రైతులు మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్మి నష్ట పోయారన్నారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, వెంకన్న, కృష్ణ, పుల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భూమిపై హక్కులు కల్పించాలని వినతి

*కోదాడ రూరల్, మే 8 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో అనేక ఏళ్లుగా ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న పేదలకు భూమిపై హక్కులు కల్పించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేయాలని సోమవారం పలువురు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎంతో ఖర్చు చేసి వ్యయ ప్రయాలసకు ఓర్చి రాళ్లు, రప్పలు, చెట్లను తొలగించి భూమిని సేద్యంలోకి తీసుకువచ్చామన్నారు. కాపుగల్లు గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 101, 133, 292, 332, 420లో నిరుపేదలమైన తాము అనేక ఏళ్లుగా అదే భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. పూర్తి స్థాయిలో అందరికీ భూమిపై హక్కులు కల్పించాలన్నారు. అదే విధంగా అట్టి భూమిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే ప్రయత్నాలను విరమింపజేసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోస్‌బాబు, కర్లపూడి వీరబాబు, శ్రీను, త్రినాధ్, శివ, విజయలక్ష్మి, సత ్యవతి, సైదమ్మ, కోటమ్మ, ఫ్రాన్సిస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనంపై ప్రియాంక గాంధీ సభకు తరలివెళ్లిన బాగ్దాద్

*కోదాడ రూరల్, మే 8 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే నిరుద్యోగ యువ సంఘర్షణ సభకు ప్రియాంక గాంధీ వస్తున్న సందర్భంగా కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు షేక్ బాగ్దాద్ ద్విచక్ర వాహనంపై కోదాడ నుండి బయలుదేరి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రాకతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం వస్తుందని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చింతపల్లి,8మే, ప్రభాతవార్త :*



మన ఊరు పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సుదపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో రూ.95ల వ్యయంతో రెండు ప్రాథమిక పాఠశాలలో మొదటివిడతలో చేపట్టిన పనులను ఆయన ప్రారంభించారు. అదేవిదంగా చింతపల్లి మండలానికి చెందిన 10మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను, చీరలను పంపిణి చేశారు. టిడిపి పార్టీకి రాజీనామా చేసిన మండలంలోని కుర్మేడ్ గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ , వార్డు సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదలకు వరంఅని ,అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయాయని , తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిదంగా కుర్మేడ్ గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ ,చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి ఎంపిపి కొండూరి భవాని పవన్, స్థానిక సరనపంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసిలు ఎల్లంకి వరలక్ష్మి, అశోక్ ,సదానందం, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిఒటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్; మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంకి అశోక్, నాయకులు మాస బాస్కర్, కొండూరు శ్రీనివాస్, కాయితి బుచ్చిరెడ్డి, బాదేపల్లి నీరంజన్, యండి ఖాలేద్, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్; నల్ల శంకర్, ఎలిశెట్టి గోవింద్, రాములు, ఎంపిడివో, ఎంఈవో తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గేదె మృతి

**తిప్పర్తి, మే 08, (ప్రభాతవార్త):**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తిప్పర్తి గ్రామపంచాయితీ పరిధిలోని చిన్నాయిగూడెం వాగు ప్రక్కన కాశివారిగూడెంలో విద్యుత్ ఎల్టిలైన్ రెండు పోల్లు జంపుగా ఉండి లైను తెగిపోవడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు మహిళా రైతు గుండెబోయిన వెంకటమ్మ బోరున విలపించారు. ఆమె మాట్లాడుతూ గతంలో కాశివారిగూడెంలో గ్రామానికి చెందిన రెండు గేదెలు ఒక ఆవు ఇదే కరెంటుపోల్ కింద చనిపోయినట్లు తెలిపారు. గతంలో విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పి నప్పటికి సమస్యను పరిష్కరించకపోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటీవలే గేదెను లక్ష రూపాయలు పెట్టి కొనుక్కొచుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. గేదె చనిపోవడంతో నాజీవనోపాధి పోయిందని వెంకటమ్మ విలపించారు. విద్యుత్ అధికారుల వెంటనే చర్య తీసుకొని ప్రభుత్వం నుంచి నాకు ఆర్థిక సాయం అందే విధంగా అధికారులకు విన్నవించారు.

## కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరం

**తిరుమలగిరి సాగర్, మే 8, (ప్రభాతవార్త):**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేదలకు వరమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.




సోమవారం తిరుమలగిరి సాగర్ మండలంలో 75 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. మొత్తం 75 లక్షల 8 వేల 700 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సీఎం కేసీఆర్ పేద అడ పిల్లల పెండ్లికి భారం కావద్దని పేద అడ బిడ్డల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, తహసీల్దార్ పాండునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ అవుల నాసర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ, పోతుగంటి తిరుమల్, వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, రమేష్‌నాయక్, జంగాల లక్ష్మి, పాపిరెడ్డి, కంసాని పురుషోత్తంయాదవ్, కంసాని శ్రీనివాసరెడ్డి, స్వామినాయక్, మల్లిఖార్జుననాయక్, మొగలయ్య, మోతీలాల్‌నాయక్, రవి, నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

## విజయపురి పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సిఐ, ఎస్ఐ బాధ్యత స్వీకరణ

**నాగార్జునసాగర్, మే08, (ప్రభాతవార్త):**





నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బీసన్న, ఎస్సైగా సురేష్‌లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలు చక్కగా నిర్వర్తించడం మా బాధ్యత అన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఎంపిపి సంఘీభావం

**మల్యాల, (ప్రభాత వార్త):**

మల్యాల మండల పరిషత్ ఆవరణ వద్ద జూనియర్ అవుట్ సోర్సింగ్, పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు న్యాయపరమైన డిమాండ్లతో చేపట్టిన శాంతియుత సమ్మె జరుపుతున్నారని, వీరి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# ఆకాశంలో మబ్బులు , అన్నదాతల గుండెల్లో గుబులు

**..భయపెడుతున్న అకాల వర్షాలు**

**...కల్లాల్లో తడుస్తున్న ధాన్యం**

**....ఆంధోళనలో రైతన్నలు**

**దేవరకొండ,8మే, (ప్రభాతవార్త) :**

ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకుందామనుకున్న రైతులకు ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో రైతన్నల గుండెల్లో గుబులు పట్టుకుంది.ఆశించిన మేర పంట చేతి కొచ్చినా ఆ సంతోషం ఎంతోకాలం నిలవడంలేదు. పంటను అమ్ముకుని అప్పులు తీర్చుకుందాం అనుకున్న రైతులు నిరాశ చెందుతున్నారు. దేవరకొండ నియోజకవర్గంలో వరి కోతలు చివరి దశకు వచ్చాయి.ఇప్పటివరకు కురిసిన అకాల వర్షాలలు చాలావరకు వరి పంటలను దెబ్బతీశాయి. చేతికొచ్చిన ధాన్యానయినా అమ్ము కుందామంటే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి జరగకపోవడంతో పలు చోట్ల ధాన్యం ఎగుమతి నిలకడగా జరగటంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడుస్తోంది.అకాల వర్షాల నుండి ధాన్యం బస్తాలను ధాన్యం రాశులను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడు తున్నారు. గత వారం నుండి నియోజకవర్గంలో



ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు వడగండ్ల వానలు కురుస్తున్నాయి. ఈ అకాల వర్షాలతో ఈ ఏడాది యాసంగి సేద్యం నట్టేట ముంచింది.పెరిగిన సాగు వ్యయాన్ని భరించి అప్పులు తెచ్చి మరీ ఎలాగో అలా పంట సాగుచేసిన రైతులు ప్రకృతి కోపానికి కుదేల వుతున్నారు.ఈ సీజన్‌లో వరుసగా వడగండ్ల వర్షంతో రైతులు కోలుకోలేని అప్పుల ఊబిలోకి కూరుకుపోయారు. వడగండ్ల వర్షంతోపంటలను కోల్పోయిన రైతులు అప్పులు ఎలా తీర్చాలని గుండెలు బాదుకుంటున్నారు. ఇప్పటికే వరి కోతలు పూర్తి చేసిన రైతులు ధాన్యం ఆరబెడుతున్నారు.ఈ క్రమంలో వర్షాలు కురిస్తే చేతికి వచ్చిన పంట నోటికి అందకుండా పోతుందని రైతులు ఆంధోళన చెందు తునఅ్నరు. ఆకాశంలోమబ్బులు ఏర్పడినప్పుడల్లా రైతులు పొలాల వద్దకు పరుగులు తీస్తున్నారు. ధాన్యం కుప్పపై టార్పాలిన్‌లు, కవర్లు కప్పి ఉంచుతున్నారు. ధాన్యం అమ్మేదాకా వానదేవుడు ఆగ్రహించ కుండా ఉండాలని రైతులు వేడు కుంటున్నారు. అధికారులు , ప్రజా



ప్రతినిధులు చొరవ తీసుకుని ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వేగవంతం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అదేవిదంగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## బిజెపి గల్ఫ్ మేనిఫోస్టోపై చర్చ

**జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :**



బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు బండి సంజయ్‌తో బిజెపి గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్రపన్నీరు సోమవారం హైదరా బాద్‌లో భేటీ అయ్యారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం గురించి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై త్వరలో పార్టీ అంతర్గత సమావేశంలో చర్చించాలని వారు నిర్ణయించారు.బండి సంజయ్‌ను కలిసిన వారిలో బిజెపి జగిత్యాల జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,ఓమాన్ బిజెపి కార్యదర్శి అంజి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## విధుల్లో చేరకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తాం

### విధుల్లో చేరేందుకు ఈనెల 9వ తేది డెడ్‌లైన్ సందీప్ సుల్తానియా నోటీసులు

**జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :**

రాష్ట్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,ఒప్పంద ప్రాతిపదికన పనిచేసే కార్యదర్శులు తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28 నుంచి నిరవధిక సమ్మె దిగిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో జెపిఎస్ సమ్మెపై సోమవారం ప్రభుత్వ తాజాగా రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా స్పందించారు.సమ్మె విరమించి విధుల్లో చేరాలని స్పష్టం చేస్తూ నోటీసులు జారీ చేశారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జెపిఎస్) 9వ తారీఖును సాయంత్రం 5 గంటల వరకు జెపిఎస్‌లు విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశారు.ఒకవేళ విధుల్లో చేరకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని నోటీసులో స్పష్టం చేశారు.

## గంగారంలో ఘనంగా హనుమాన్ స్వాముల శోభాయాత్ర

**కాల్వ శ్రీరాంపూర్, (ప్రభాత వార్త):**

మండలంలోని గంగారం గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర గరుడా ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి గ్రామ వీధుల గుండా శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయం వరకు కొనసాగింది. శోభాయాత్రకు స్త్రీలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఆంజనేయ స్వామికి కొబ్బరికాయలు కొడుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆంజనేయ స్వామి తన ఇంటికి వచ్చినట్లు భావించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ లు కల్వ వేమారెడ్డి, ఈర్ల ఓదెలు, హనుమాన్ మాల గురుస్వాములు దామ మల్లేష్, భీమరి నర్సయ్య, శ్రీనివాస్, రమేష్, కళ్యాణ్, ఏగోలపు సదయ్య గౌడ్, స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జెపిఎస్‌ల సమ్మె

**జగిత్యాల,(ప్రభాతవార్త) :**



జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 11వ రోజు కూడా వారిని రెగ్యులరైస్ చేయాలని సమ్మె కొనసాగిస్తున్నారు. సోమవారం టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షులు వొద్నల్ల రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు రాజేందర్,మండల అధ్యక్షులు రఘునందన్,ప్రధాన కార్యదర్శి రాజనీకాంత్ పాల్గొని మద్దతు తెలిపారు.హబ్సీపూర్ సర్పంచ్ లంచ్,అలాగే పొలాస గజేంగి భారతి నందయ్య రూ.10వేలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్పీ రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**ఓదెల, (ప్రభాత వార్త):**



ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ 56వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య గౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గోపరపల్లి ఐకెపి సెంటర్‌లో హమాలీ కార్మికులకు, రైతులకు ఐకెపి సిబ్బందికి పండ్లు, చల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ సాధించడంలో అహర్నిశలు కృషి చేసి తన ప్రాణాన్ని పణంగా పెట్టి గొప్ప నేత, పార్లమెంట్ సాక్షిగా పేప్పర్ స్ప్రే దాడి చేసిన భయపడక తెలంగాణ సాధించడంలో ముందున్నారు. కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి తీర్మానం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాటూరి నర్సయ్య, బొమ్మకంటి రవి, జంగ కుమార్, జంగా రాము, బండి రవి, రవీందర్ గౌడ్, యనమల శంకర్, కంది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతన అలవర్చుకోవాలి : మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, మే08, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ దైవ చింతన, దానధర్మాలు అలవాటు చేసుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మహంకాళీ బీరప్ప కామరాతి బుగ్గపోచమ్మ దేవాలయంలో సోమవారం బీరప్ప కామరాతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ. 50వేలు నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో భగవంతునికి పూజలు చేస్తే ధైర్యంతో పాటునమ్మకం కూడా కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సీనియర్ నాయకులు బట్టు అయిలేష్‌యాదవ్, రాచమల్ల జానయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దులపూరి కృష్ణ, సింగిల్‌విండో డైరక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు ఏర్పుల పరమేష్, ప్రతాపరెడ్డి, అశోక్ తెల్సూరి సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మిల్లు పది లారీలు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## మిల్లులను పరిశీలించిన అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు



**వేములపల్లి, మే08, ప్రభాతవార్త:**

ప్రతి రైస్‌మిల్లు ప్రతి రోజు 10 లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. సోమవారం మాడ్గుల పల్లి మండలంలోని కుక్కడం గ్రామ పంచాయితీ చింతగూడెం సమీపంలోని గోదాం తోపాటు వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులోని కనకమహాలక్ష్మికామధేను మహేశ్వరి రైస్ మిల్లులను డిఎస్ఓ వెంకటేశ్వర్లతో కలిసి ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మిల్లులో ధాన్యం దిగుమతులను అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ధాన్యం దిగుమతి చాలా తక్కువగా ఉంటుందని అలా కాకుండా మిల్లర్లు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి చిన్న మిల్లు ప్రతిరోజు 10 నుండి 15 లారీలు, పెద్ద మిల్లులు 15 నుండి 20 లారీలు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు లాభాపేక్షతో కాకుండా మానవీయ కోణంలో ఆలోచించి కొనుగోలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, సివిల్ సప్లై డిప్యూటి తహాశీల్దార్ రామకృష్ణారెడ్డి, ఆర్ఐ సురేందర్ సింగ్, వేములపల్లి ఎస్ఐ నర్సింహ్మారావు సుల్కునూరు పిఏసిఎస్ కార్యదర్శి వాకిటి నరేష్‌తో పాటు వెంకట్ ఐకెపి నిర్వాహకులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో జరిగే అవినీతిని అరికట్టాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి



**వేములపల్లి, మే08, ప్రభాతవార్త:**

వేములపల్లి, మాడ్గులపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో వేములపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది, హమాలీల చేతివాటం అవినీతిని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మొలికెత్తిన ధాన్యన్ని పరిశీలించి రైతులుసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులతో కలిసి సిబ్బంది అవినీతిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ముందుగావచ్చిన రైతుల దాన్యాన్ని వదిలిపెట్టి ఎవరు డబ్బులు ఇస్తే వారి ధాన్యాన్ని సిబ్బంది హమాలీలు కాంటాలు పెడుతున్నా రన్నారు. ఈ మధ్య కాలంలో అకాల వర్షం రావటం వలన రైతులు ధాన్యం మ్యాచురు వచ్చినప్పటికి సరైన టైంలో కాంటాలు పెట్టక పోవడంతో ధాన్యం మొలకలు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వైసిపి పాదూరి గోవర్ధన్, ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య ప్రణీత్‌రెడ్డి మాడ్గులపల్లి మండలకార్యదర్శి రొండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, రైతులు గాలి రామకృష్ణారెడ్డి, షేఖ్ జానిమియా, పుట్టల సైదులు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రయల్ రన్ విజయం పట్ల నాగరాజు రెడ్డి హర్షం

**చిట్యాల రూరల్, మే08, ప్రభాతవార్త:**



నార్కట్‌పల్లి మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల ఉదయం సముద్రం ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల బిఆర్ఎస్ చిట్యాల మండల యువజన విభాగం అధ్యక్షులు తుమ్మల నాగరాజురెడ్డి సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సిఎం కేసిఆర్ మంత్రి జగదీశ్‌రెడ్డి సహ కారంతో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ప్రాజెక్టును పూర్తి చేయడానికి కృషి చేశారని అన్నారు. రెండవ సారి కూడా మోటార్లను విజయవంతంగా నడిపించి నీటిని ప్రాజెక్టులోకి వదలడంతో ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా నాగరాజు రెడ్డి సిఎం కేసిఆర్, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల మాజి చైర్మన్‌కు ఎమ్మెల్యే ఘనసన్మానం

**చింతపల్లి,8మే, ప్రభాతవార్త :**



చింతపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి పాటుపడిన మాజి విద్యాకమిటి చైర్మన్ మోక్తాల శేఖర్ ముదిరాజ్‌ను సోమవారం దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఘనంగా సన్మానించారు. సోమవారం మన బడి మన ఊరు కార్యక్రమం కింద పాఠశాలకు మంజూరు అయిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా అక్కడికి విచ్చేసి మోక్తాల శేఖర్ పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొందూరు భవాని పవన్ కుమార్, స్థానిక జెడ్‌పిటి సభ్యులు కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, మండల విద్యాధికారి గురువారావు, పాఠశాల హెచ్‌ఎం కొందూరు ఆంజనేయులు, ఉపాధ్యాయులతో పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల రూరల్, మే08, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మహాకాంళి బీరప్ప కామరాతి బుగ్గపోచమ్మ దేవాలయంలో సోమవారం బీరప్ప కామరాతిల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ స్వామి, అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేశంగౌడ్, సర్పంచ్ అరూరి లాలమ్మస్వామి, ఉపసర్పంచ్ సప్పిడి విజయలక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు మోకిడి మణెమ్మవీరస్వామి, మురాల తిరుమలయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుండె రమేష్, యువజన విభాగం మాజీ మండల అధ్యక్షుడు మోడికి వినయ్‌కుమార్ నాయకులు రాయల శేషాద్రి, మోకిడి నర్సింహ్మా, జుజ్జు రాజు, సురేష్, రేగులగడ్డ స్వామి, అంతటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకం సరే.. పనులు ప్రారంభమెప్పుడో

**చిట్యాల రూరల్, మే08, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గ్రామపంచాయితీ జనరల్‌ఫండ్‌తో నిర్మించనున్న రాచకాల్వపై మురికికాల్వ నిర్మాణ పనులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా 2019 నవంబర్ నెలలో శంకుస్థాపన చేసినప్పటికీ ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదని వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులున్నా ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. మురికికాల్వ నిర్మాణం లేకపోవడంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని, దోమల బెడద తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దుర్వాసన భరించలేక కాలనీ వాసులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే కాల్వ నిర్మాణం చేపట్టాలని కోరారు.

# యూత్ సంఘర్షణ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**తిరుమలగిరి సాగర్, మే 8, ప్రభాతవార్త:**



ఏఐసీ సభ్యురాలు ప్రియాంకగాంధీ సోమవారం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ గ్రౌండ్‌లో జరిగే యూత్ సంఘర్షణ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సందర్భంగా వివిధ మండలాలు, గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సంఘర్షణ సభకు మండల అధ్యక్షులు రమావత్ కృష్ణానాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, శౌరీనాయక్, బూడిద కొండల్, శ్రీరాములు, రాజునాయక్, మేరావత్ బిచ్చాలు, సపావత్ భద్రినాయక్, లతీఫ్, బాలు, పాండు, శ్రీనివాస్‌గౌడ్, తారాసింగ్, దేవుసింగ్, నాగరాజు, మోతీలాల్, బాలా, మంగ్తా తదితరులు ఉన్నారు.

## సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

నాగారం 08 (ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా డిఎం అండ్ హెచ్ఓ కోటాచలం అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు ఉదయం 9.30 సమయంలో డిఎంహెచ్ఓ ఆసుపత్రిలో తనిఖీ చేయగా ఆసుపత్రిలో డాక్టర్ ఒక్కడు మాత్రమే ఉండడం గమనార్హం. దాదాపు 10.30 సమయం తర్వాత సిబ్బంది ఒక్కొక్కరిగా ఆసుపత్రికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన డిఎంహెచ్ఓ ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతమైతే జిల్లా ఆసుపత్రికి బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఫిర్యాదు మేరకే ఆకస్మిక తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.

## మట్టి నమూనా సేకరణపై రైతులకు అవగాహన

పెన్‌పహాడ్, మే 8, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో మల్లెపల్లి లక్ష్మీ నర్సయ్య క్షేత్రంలో భూసార పరీక్షకి మట్టి నమూనా సేకరణపై రైతులకు అవగాహన నిర్వహించినట్లు కెవికె మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మట్టి నమూనా సేకరించే విధానం, వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం , నేల ఆరోగ్య పరిరక్షణ యొక్క యాజమాన్య పద్ధతులు, పోషకాల లభ్యత పరిమాణంపై ఉదజని సూచిక ప్రభావం, ఆమ్ల చౌడు నేలలు పునరుద్ధరించే పద్ధతులు, పచ్చిరొట్ట ఎరువులు ప్రాముఖ్యత, సేంద్రియ పద్ధతుల్లో భూసారాన్ని పెంచే పద్ధతులు తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సరయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థినీలు యం. హేమలత, ఎస్. దీక్షిత, బి. దివ్య, యం. స్నేహ, యం. మౌనేశ్వరరి, రైతులు దొంగరి జానకిరామయ్య, పి అనిల్‌కుమార్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలులతో కూడిన వర్షం



పెద్దవూర, మే 8 (ప్రభాతవార్త):

మండలంలోని సంగారం, పోతునూరు, ఏనేమీది గ్రామాల్లో సోమవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో గాలులతో కూడిన వర్షం పడింది. శ్రీధర్‌రెడ్డి స్పిన్నింగ్ మిల్ సమీపంలో రోడ్డు ప్రక్కన పెట్టుకున్న టీస్టాల్‌పై చెట్లు విరిగిపడి డబ్బా ప్రకొట్టు పూర్తిగా ధ్వంసం అయింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రోడ్లపై ఆరబోసిన వరిధాన్యం వరిధాన్యం తడిసి ముద్దయింది.

# బురదమయంగా మారుతున్న బడి

నూతనకల్ 08 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానమంతా సాగు చేసిన పొలంలా మారుతుందని పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడికి అతి సమీపంలో చెరువు ఉండడం వలన చెరువు నీరు ఊట దిగి బడి ఆవరణమంతా నీలిమయమై పొలంలో నాటు వేసిన మాదిరిగా పిచ్చి మొక్కలు పెరిగి మైదానమంతా పొలంలా మారిపోతుందని వేసవిలోనే ఇలా ఉంటే నెల రోజులు గడిచిన తర్వాత పాఠశాల ప్రారంభమవుతుందని వచ్చేది వర్షాకాలం కావడంతో ఇంకా నీటి ఉధృతి పెరుగుతుందని కావున పాఠశాల ఆవరణమే కాకుండా తరగతి గదిలోకి కూడా నీరు వచ్చి చేరుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి పాఠశాల ఆవరణలోకి నీరు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని విద్యార్థుల విద్యకు ఏలాంటి అవరోధం కలగకుండా ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఊట నీరు పాఠశాల ఆవరణలోకి రాకుండా ఉండాలంటే పాఠశాల బయటి ప్రదేశంలో డ్రైనేజీని ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాల మైదానంలో మట్టిని పోసి మైదానపు ఎత్తును పెంచాలని ఊట నీరు లోనికి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వచ్చేది వర్షకాలం అని గుర్తించి విద్యార్థుల విద్యను దృష్టిలో ఉంచుకొని విద్యకు ఏలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంధాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి

పెన్‌పహాడ్, మే 8, (ప్రభాతవార్త):

దేశాన్ని నడిపిస్తున్న భారత రాజ్యాంగమని అలాంటి గ్రంధాన్ని దేశ పౌరులందరికీ ప్రభుత్వం పంపిణీ చేయాలని డిఎస్‌పీ మండల అధ్యక్షులు సూరపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శేషగిరిరావు కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంపై నూటికి 90 శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమైపోతుంది అన్నారు. ప్రజా జీవితం అన్ని రంగాల్లో అభివృద్ధి లేక అదోగతి పాలువుతన్నారని భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు, అవకాశాలలో, అంతస్తులలో ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికీ భారత రాజ్యాంగంపై అవసరం అని అన్నారు. అందుకే దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగం, గ్రంథం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ, ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, సందీప్‌గౌడ్, సిసింద్రీ, అరుణ్, బాల నరసింహా, నగేష్, చందు, హరీష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో ఘనంగా రెడ్‌క్రాస్ డే దినోత్సవం

## -సీపీఆర్‌పై ప్రజల కోసమే అవగాహన సదస్సులు

భువనగిరి, (ప్రభాతవార్త :

ప్రపంచ రెడ్‌క్రాస్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్‌క్రాస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సీపీఆర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జీ.లక్ష్మీనర్సి హ్మారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. సీపీఆర్‌పై ప్రజలందరికి అవగాహన ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సీపీఆర్ అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రతి మనిషికి సీపీఆర్‌పై పూర్తి అవగాహన ఉండాలని ఆమె సూచించారు. 30 ఏళ్ళ కిందట మనిషి జీవన విధానం ఒకలా ఉంటే ప్రస్తుతం మరోలా ఉందని అన్నారు. మనిషి జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. ఒకప్పుడు గుండె సంబంధిత వ్యాధులు కేవలం వృద్ధులకు, ఊబకాయం ఉన్నవారికి మాత్రమే గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని అనుకునే వారు, కానీ కోవిడ్ వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు అందరూ ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. నివాస ప్రాంతాల్లో ఉండే ప్రజలకు సీపీఆర్ పట్ల అవగాహన ఉండాలని దీనివల్ల ఎవరికైనా ఏదైనా ఇబ్బంది కలిగినట్లు అనిపిస్తే మన కుటుంబసభ్యులను కానీ, ఇతర వారిని కూడా సీపీఆర్ వల్ల రక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో చాలా మంది సీపీఆర్ వల్ల రక్షింపబడ్డారని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా కమిటీ సభ్యులు షేక్, హమీద్‌పాషా, దేవనకం, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జంపాల అంజయ్య, రాంబాయి, ప్రభాకర్‌రెడ్డి , శంకర్‌రెడ్డి, వెంకటేష్, మచ్చేందర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, రెడ్‌క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# -పోచంపల్లిలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

భూధాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :

ప్రతి పల్లె, పట్టణాల అభివృద్ధే భారత రాష్ట్ర సమితి పార్టీ ఎజెండా అని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పోచంపల్లి పట్టణ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. 6వ వార్డులో రూ.595లక్షల వ్యయంతో చేపట్టేబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అదేవిధంగా రూ.650 లక్షల వ్యయంతో చేపట్టేబోయే ఔట్లెట్ డ్రైనేజీ పనులకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఇటీవల భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కొరకు మంజూరైన ఎస్‌డీఎఫ్ నిధుల నుండి పోచంపల్లి పట్టణంలో చేయాల్సిన అభివృద్ధి పనులపై మున్సిపల్ కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, పట్టణ శాఖ కార్యదర్శి సీత శ్రవణ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర్, ఏఈ రాములు, తదితరులు ఉన్నారు.



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె విరమించకపోతే చర్యలు తప్పవు

## -ఈ రోజు 5 గంటలలోపు విధుల్లో చేరాలి ..
## -ప్రభుత్వం నుండి హెచ్చరిక ఉత్తర్వులు జారీ

*భువనగిరి, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ఆందోళన చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెను విరమించి ఈ సాయంత్రం 5 గంటల లోపు విధులలో చేరకపోతే వారి సేవలను రద్దు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి పేషీ నుండి సందీప్‌కుమార్ సుల్తానియా పేరు మీద హెచ్చరిస్తూ ప్రకటనను జారీ చేశారు. కార్యదర్శులు జేపీఎస్ యూనియన్ ఏర్పాటు చేసి చట్టం విరుద్ధంగా ఏప్రిల్ 23 నుండి సమ్మెకు దిగి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారని ప్రకటనలో పేర్కొంది. సమ్మెలో పాల్గొనడమే చట్ట విరుద్ధమని, తమ అగ్రిమెంట్ బాండ్‌ను ఉల్లంఘించి సేవలో కొనసాగడానికి అన్ని హక్కులను కోల్పోయారని గ్రామీణాభివృద్ధి శాఖ పేర్కొంది. జూనియర్ ఫంచాయతీ కార్యదర్శులు తమ అగ్రిమెంట్ బాండ్‌ను ఉల్లంఘిస్తూ యూనియన్‌గా ఏర్పడి తమ సర్వీసు డిమాండ్‌తో 2023 ఏప్రిల్ 28 నుండి సమ్మెకు దిగినట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, క్రమబద్ధీకరణ, మీరందరూ సంతకం చసిన అగ్రిమెంట్ బాండ్ ప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుగా నేను ఏ సేవలోనే చేరబోనని ప్రకటించారని, యూనియన్/ఆర్గనైజేషన్/అసోసియేషన్ మీ అగ్రిమెంట్ బాండ్‌లో ఒక జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా రెగ్యులర్ ప్రాతిపదికన నియమంచబడటానికి మాకు ఎలాంటి దావా లేదా హక్కు ఉందని, అటువంటి నియామకం భవిష్యత్తులో జరిగే సాధారణ నియామకాలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుందని, వారి పనితీరు యొక్క అంచనా మూల్యాంకనానికి లోబడి ఉండాలని పేర్కొని ఉంది. ప్రభుత్వం నియమించిన కమిటీ, పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించిన వారిని మాత్రమే క్రమబద్ధీకరించవచ్చునని, ఈ వాస్తవాలన్ని అందరికి తెలిసినప్పటికి మీరందరూ ఒకయూనియన్‌గా ఏర్పడి చట్టవిరుద్ధంగా ఏప్రిల్ 28,2023 నుండి సమ్మెకు వెళ్ళిందని, అటువంటి పరిస్థితిలో యూనియన్‌ను ఏర్పాటు చేసి, చట్టవిరుద్ధంగా సమ్మె చేయడం ద్వారా, మీరు సేవలో కొనసాగడానికి అన్ని హక్కులను రద్దు చేశారని, అయితే చివరి అవకాశంగా మీరందరూ మే 9,2023 సాయంత్రం 5 గంటల లోపు తమ విధులలో చేరకపోతే వారి సేవలను రద్దు చేయబడతాయని హెచ్చరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కార్మికుల పక్షపాతి సీఎం కేసీఆర్


## -మేడే సందర్భంగా కార్మికుల రూ.1000లు వేతనాన్ని పెంచిన సీఎంకు ధన్యవాదాలు

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

పోచంపల్లి మున్సిపల్ పరిధిలో సోమవారం మేడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కార్మికులకు రూ.1000లను వేతనం కానుకగా పెంచిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులందరూ ముఖ్యమంత్రి కేసిఆర్, ఐటీ పురపాలక శాఖ మంత్రి కే.తారక రామారావులతో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఢిల్లి మాధవరెడ్డి మాట్లాడుతూ .. గతంలో ఏ ప్రభుత్వం కార్మికులను గుర్తించిన దాఖలాలు లేవని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం కేసిఆర్ ప్రతి కార్మికుడిని గుర్తించి సరైన వేతనం అందించి కార్మికుల కుటుంబాలలో వెలుగు నింపారని ఉద్ఘాటించారు. కార్మికులకు మేడే సందర్భంగా రూ.1000లు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బీఆర్‌టీయూ మున్సిపల్ రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు ప్రభాకర్, ఆశావర్కర్‌లు రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, పోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ భాత్క లింగస్వామి, కే.రవి, జీ.మధు, ఎస్.మల్లారెడ్డి, పీ.చక్రపాణి, డీ.కుమార్, కౌన్సిలర్‌లు, బీఆర్‌ఎస్ పోచంపల్లి టౌన్ అధ్యక్షుడు సీత వెంకటేష్, బీఆర్‌టీయూ పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కుక్క నరేష్, మున్సిపల్ కార్మికులు ఎం.ముత్తమ్మ, బుచ్చయ్య, లింగయ్య, జంగయ్య, భిక్షపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ భిక్కు నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మిరిశెట్టి నరసింహులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్రముత్యాలు, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, వెన్నుకుచ్చి రామ్మోహన్‌శర్మ, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, నాంసాని సత్యనారాయణ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, రామావత్ మంజుల మహేందర్‌నాయక్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వీ నిఖిల్, మండల మహిళా అధ్యక్షురాలు గోనె శోభ, మండల అధికార ప్రతినిధి తలారీ శ్రీనివాస్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు బద్దునాయక్, పత్తిపాటి మంజుల, సెక్రటరి జనరల్ పరమేష్‌యాదవ్, మాదాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ కాన్వాయితో యువ సంఘర్షణ సభకు బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

సరూర్ నగర్‌లో జరగుతున్న ప్రియాంక గాంధీ యువ డిక్లరేషన్ సంఘరణ సభకు 450 కార్ల కాన్వాయితో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆలేరు నియోజజకవర్గంలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలతో పెద్ద ఎత్తున తరలివెళ్ళారు.



# గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని ఎంఎన్‌ఆర్ ఫంక్షన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, గొంగిడి మహేందర్‌రెడ్డి వర్గీయులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, కోరే భిక్షపతి, బాషబోయిన ఉప్పలయ్య, యాస ఇంద్రారెడ్డి, గడ్డమీది రమేష్‌గౌడ్, పంజాల వెంకటేష్, యాస రంగారెడ్డి, ప్రవీన్‌రెడ్డి, మేడిరామ నరసయ్య, నాయిని నర్సింహా, గడ్డం దశరథ్‌గౌడ్, కాంబోజు భానుప్రకాష్, సామ శ్రీనివాస్‌రెడ్డి, తవిటి వెంకటేశ్వర్లు, సుంకరి పరుషరాములు, ఎలగందుల విజయ్, గొడ్డేటి శ్రీనివాస్‌యాదవ్, ఎంజడీ అజీమోద్దీన్, దుంప పరుశరాములు, చుంచు నాగరాజు, సామ నరేందర్‌రెడ్డి, యాట మల్లేష్, పంజాల శ్రీను, ఎరుకల బాల్‌నరసయ్య, యాస అంజిరెడ్డి, మేడి వెంకటేష్, లోడి రాజు, నరుకుడు బిందెల సైదులు, యతీశ్వర్‌గౌడ్, చుంచు శ్రీను, మాద సత్తయ్యగౌడ్, పాశం ప్రభాకర్‌రెడ్డి, కూరెళ్ల మణికుమార్,కదిరె నవీన్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ కార్మికులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 4వ రోజుకు చేరుకున్న సందర్భంగా సీపీఐ పార్టీ మద్దతు తెలిపి మాట్లాడుతూ .. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల గ్రామపంచాయతీ నిధుల ద్వారా కాకుండా నేరుగా సిబ్బంది ఖాతాల్లో జమ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కారోబర్లు, బిల్ కలెక్టర్‌ను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం రూ.21,500 ఇవ్వాలని, ప్రమాద భీమీ రూ.10లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసయ్య, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం, ప్రచార కార్యదర్శి ఎరుకుల స్వామిగౌడ్, భూషి శేఖర్భువనేశ్వరి, ప్రశాంతి, యాదమ్మ, రేణుక, అనిత, కృష్ణ, నల్ల కర్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర ఆలయంలో అన్నదానం చేసిన మాజీ ఎంపీపీ

*మోత్కూరు, ప్రభాతవార్త :*



ప్రతి సోమవారం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా మోత్కూరు మాజీ ఎంపీపీ పైళ్ళ పుష్పలత సోమిరెడ్డి సౌజన్యంతో శ్రీరామలింగేశ్వర ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుంగడోని రామచంద్రుగౌడ్, పైళ్ళ నర్సిరెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, పట్టూరి అంజయ్య, సోమ వెంకటేశ్వర్లు, మర్రి ఆనందం, మొరిగాల రాజయ్య, ఉయ్యాల అంజయ్య, అరవింద రాయుడు, కోమటి జనార్ధన్, తోట్ల యాదగిరి, మడిపెల్లి రంగయ్య, కొప్పుల రవీందర్‌రెడ్డి, గుండు రాజేష్, సజ్జనం పాండు, బందెల రవి, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆలేరు, మే 8, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలో డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక ఎస్బీఐ బ్యాంక్ ఆవరణం ముందు సోమవారం రోజున బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో, ఆలేరు మున్సిపల్ పరిధిలో ఫ్లెక్సీలతో మహేంద్రుడి పండగ వాతావరణం కనిపించేలా, బాజా సంచాలు పేల్చుతూ అంగరంగ వైభవంగా వార్డుల వారిగా 12 వార్డు అధ్యక్షులు కౌన్సిలర్లు కార్యదర్శులు హాజరై కేక్ కట్ చేసి అభిమాన నేతను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులు, ప్రజల అండదండలతో నియోజకవర్గ అభివృద్ధికి హర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## రోగులకు పండ్లు పంపిణీ

ఆలేరు, మే 8, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలోని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సుల ఎల్లవేళలా ఉండాలని అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ ఆధ్వర్యంలో జన్మదినం సందర్భంగా క్రీడాకారులకు బ్యాటులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దయ్యాల సంపత్, దడిగే సత్యం, వస్పరి శివకుమార్, ఎండి జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆర్థిక సహాయం

ఆలేరు, మే 8, (ప్రభాతవార్త):



ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామంలో పేద కుటుంబానికి చెందిన ఎలగందుల స్వప్న వివాహం కోసం తనవంతు సహాయంగా టంగుటూరు ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీల రామన్న, వార్డు సభ్యులు చింతకింది నర్సింహులు, దాసి లలిత ఏస్పుషి, ఎలగందుల వెంకటేశ్వర్లు, కల్లెపు రమేష్, దూడల రోశయ్య, సామల సత్యరుషి, అందే రాములు, ఎలగందుల రామరుషి, సామల రాంనర్సయ్య, కల్లెపు శ్రవణ్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీని గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవము

నార్కట్‌పల్లి, మే 8 (ప్రభాతవార్త)

నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ని శ్రీమద్విరాట పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ పంచమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్వామి వరాఇ కళ్యాణ మహోత్సవం ఆలయ వ్యవస్థాపకులు పెండోట సోమయ్య, కమిటీ సభ్యులు మరియు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రధానార్చకులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి మరియు అర్చకులు ఉత్తరపల్లి అనంతాచారిల అర్చకత్వంలో కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు.దాతలు నకిరేకల్ వాస్తవ్యులు సుంకోజు వాసు ఉమాల సహకారంతో కళ్యాణోత్సవం అనంతరం



అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో నకిరేకల్ ఎస్బై గడబోసు కృష్ణమాచారి, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, దేవాలయ చైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి, వైస్ ప్రెసిడెంట్ గుంటోజు కష్ణమాచారి,ప్ర.కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసాచారి, కమిటీ సభ్యులు గడబోసు సత్యనారాయణ చారి, అద్దంకి కృష్ణమాచారి, చొక్కొళ్ళ పుష్పగిరి, ధర్మకర్తలు పెండోట భిక్షమాచారి, సుధీర్ బాబు, రవి కుమార్, కనకాచారి, ఒంప్రకాశ్, నరేంద్రబాబు, రాంబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## సంఘర్షణ సభకు తరలిన నాయకులు

నార్కట్‌పల్లి, మే 8 (ప్రభాతవార్త)

తెలంగాణ కోసం గర్జించిన నిరుద్యోగ లోకం అదే రాష్ట్రంలో యువత ఆత్మహత్యలు తెలంగాణ సమాజాన్ని కలవరపెడుతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల పట్ల అవలంబిస్తున్న తీరును ఎండగట్టడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధి ఆధ్వర్యంలో హైదారాబాదు సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించనున్న యువ సంఘర్షణ బహిరంగ సభకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నేతృత్వంలో మండలం నుండి దాదాపు 100కు పైగా కార్యకర్తలు తరలి వెళ్ళారు.సోమవారం ఆయ జెండా ఊపి వారి ప్రయాణాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, ఔరవాని ఉపసర్పంచ్ పరమేష్, వార్డు సభ్యులు మేడి రమేశ్, మేడి శ్రీనివాసులు, నాయకులు శ్రీపతి గణేష్, పులిజాల



రవికుమార్, బొడిగె స్వామి, చిరుమర్తి ఉపేందర్, సతీష్, సూర ఆంజనేయులు,తొగురువెల్లి నాగరాజు,పన్నాల అనిల్ రెడ్డి, బందారపు సాయి గౌడ్, దూడల మహేశ్, రెడ్డిపల్లి వెంకన్న, రాచకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు అంబరాన్ని అంటే విధంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబసమేతంగా గొంగిడి మహేందర్‌రెడ్డి దంపతులు కూతురు, అల్లుడు, మనుమరాలుతో వెళ్ళి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.



అక్కడ నుండి నేరుగా స్వామి వారి కొండ కింద వైకుంఠ ద్వారం దగ్గర యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి హాజరై అక్కడ మండల నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ చేశారు. అనంతరం కార్యకర్తలు తమ నాయకుడికి గజమాలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుండి మండలాల వారీగా



బీఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన అన్ని మండలాలకు వెళ్ళి అక్కడ తమ కార్యకర్తలతో సంతోషంగా కేక్ కట్ చేస్తూ వారితో జన్మదిన వేడుకలు జరుపుకుని అందరూ కలుస్తూ తమ సొంత గ్రామం అయిన వంగపల్లికి చేరుకున్నారు. అక్కడ వంగపల్లి కామన్ నుండి స్కూల్ వరకు గ్రామ నాయకులు కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికి జయ జయ నినాదాలతో తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గొంగిడి మహేందర్‌రెడ్డి తన సొంత గ్రామమైన వంగపల్లిలో తన జన్మదినం సందర్భంగా పింఛనీదారులకు, మహిళలకు, పురుషులకు వస్త్ర దానం చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. తమ నాయకుడు మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా అన్ని మండలాలలో నాయకులు, కార్యకర్తలు, అన్నదాన కార్యక్రమాలు, కేక్ కటింగ్‌లు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో జడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరప్ప, మండల పార్టీ అధ్యక్షులు కారే వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, అన్ని మండలాల ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

## ముస్లీం మైనార్టీ కమ్యూనిటీ భవనంగా పాత గ్రంధాలయం భవనం

### -ఆదేశాలిచ్చిన ఎమ్మెల్యే

భువనగిరి, ప్రభాతవార్త :

ముస్లీం మైనార్టీలకు పాత గ్రంధాలయ భవనాన్ని మైనార్టీ కమిటీ భవనంగా ఇవ్వాలని మైనార్టీలు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యేపైళ్ళ శేఖర్‌రెడ్డి మైనార్టీ కమిటీ భవనంగా మార్చుకోవడానికి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేశారు. భవన మరమ్మత్తులకు, గ్రీనరీ ఏర్పాటుకు ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ముస్లీం మైనార్టీ



సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. భువనగిరి పట్టణంలో షాదీ ఖానా, ఈద్గా భవన నిర్మాణాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలి

చిట్యాల, మే 8 (ప్రభాతవార్త)

చిట్యాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలో పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్ చదవడానికి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం స్థలం సేకరించడం జరిగిందని, చెరుపల్లి సీతారాములు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కళాశాల ఏర్పాటు కోసం కమిటీ కూడా ఏర్పాటు చేసి కొంత ప్రయత్నం కూడా జరిగిందని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ గతంలో అనేకమార్లు ఆందోళన నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాని ఫలితంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. కానీ ఇప్పుడు దాని గురించి మాట్లాడకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పందించి చిట్యాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకులాలు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు జిట్ట సురేష్, కూరాకుల బాలు, జిట్ట గణేష్, బొలుగూరి శ్యామ్, బరాల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు టీకాలు వేయించాలి

చిట్యాల, మే 8 (ప్రభాతవార్త)

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూమిపై మొలకెత్తిన మొలక గడ్డిని జీవాలు తినడం వలన చిటిక వ్యాధి బారిన పడి జీవాలు మరణించే అవకాశాలు ఉన్నాయి. దీని నివారణ కోసం పశు వైద్యశాలల్లో ఈటి వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది. జీవాల పెంపకందారులు వెంటనే పశు వైద్య అధికారులను సంప్రదించి వ్యాక్సినేషన్ వేయించుకుని జీవాలను కాపాడుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య తెలిపారు.

## నిరుద్యోగ నిరసన సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

కోదాడ టౌన్, మే 8 (ప్రభాతవార్త)

నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నిరుద్యోగ నిరసన సభ చేపడుతున్నారని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నిరుద్యోగ యువకులతో కలిసి భారీ ర్యాలీ అనంతరం పెద్ద ఎత్తున సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే సభకు కోదాడ నుండి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఏళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ వారి పాలిట శాపంగా మారాయన్నారు. నేడు జరిగే ప్రియాంక గాంధీ సభతో ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి నిరుద్యోగులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన పట్ల నిరుద్యోగులు ఉద్యోగాలు రావనే నిరాశతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, నారాయణ, జలంధర్, భగత్, ప్రభాకర్, రవి, నవీన్, అశోక్, శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర

నడిగూడెం, మే 8 (ప్రభాతవార్త)



మండలంలోని రత్నవరం గ్రామంలో గంగమ్మ తల్లి జాతర సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. యాదవులు గంగమ్మ తల్లి దేవాలయం వద్దకు ఊరేగింపుగా చేరుకుని పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో జరిగిన గంగమ్మ తల్లి జాతరలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలతో ఊరేగింపుగా గంగమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. భక్తులు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతిబింబం అన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, సర్పంచ్ నాగేందర్‌రెడ్డి, నాయకులు గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నాగేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, మే 8 (ప్రభాతవార్త)

స్థానిక 10వ వార్డు అంబేద్కర్ కాలనీకి చెందిన దాసరి వెంకులు సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు శేపూరి రవీందర్ వెంకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి రూ. 5 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రావుల వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బిజెపి నాయకులు దాసరి స్వామి, దాసరి వెంకన్న, తీగల కిరణ్, దాసరి రాజయ్య, రామకృష్ణ, గోపాల్, దాసరి భిక్షం, మంచాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ పరామర్శ

చిట్యాల, మే 8 (ప్రభాతవార్త)

పట్టణానికి చెందిన రిటైర్డ్ డిసిటివో గుమ్మి వెంకట పాపిరెడ్డి, ప్రముఖ బిల్డర్ గుమ్మి రాంరెడ్డి గుమ్మి దమయంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె పార్థీవదేహానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చైర్మన్ వెంట మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, గంట శ్రీనివాస్‌రెడ్డి, గుండెబోయిన సైదులు, ఏనుగు అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన మండలి చైర్మన్

చిట్యాల, మే 8 (ప్రభాతవార్త)

పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు గగ్గినేపల్లి సైదిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సైదిరెడ్డి మృతదేహానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## యువ సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

చిట్యాల రూరల్, మే 8 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, నిరుద్యోగ, యువత జీవితాలతో సీఎం కెసిఆర్ చెలగాటమాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ చిన్నకాపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి రుద్రారపు లక్ష్మణ్ ఆరోపించారు. నిరుద్యోగులు, యువతకు భరోసా కల్పించేందుకు సోమవారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో టిపిసిసి ఆధ్వర్యంలో తలపెట్టిన యువ సంఘర్షణ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్న నేపథ్యంలో చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంతో మంది విద్యావంతులు ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్నారని, నిరుద్యోగుల గోడు కెసిఆర్‌కు పట్టడం లేదని వాపోయారు. రానున్న సాధారణ ఎన్నికల్లో నిరుద్యోగ, యువకులు బిఆర్ఎస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సభతో ప్రియాంక గాంధీ నిరుద్యోగ, యువతకు భరోసా కల్పిస్తూ వారిలో నూతనోత్సాహం నింపనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు అశోక్, వార్డు సభ్యులు మామిడి నాగేష్, కొత్త నాగరాజుగౌడ్, కొండ శేఖర్, ఎండి ఉమర్, కేకేచారి, ఎండి జున్ను, దేశపాక శ్రవణ్, దేశపాక మధు, రుద్రారపు చందు, ఎండి షరీఫ్, జానిమియా, వరికుప్పల యల్లయ్య, ఈరమల్ల గోపాల్, బోయపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షునిగా మధు

చిలుకూరు, మే 8 (ప్రభాతవార్త):



మండలంలోని బేతవోలు గ్రామ ఆటో యూనియన్ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా ఇట్టిమల మధుని ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల తన అధ్యక్షుని ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు ధన్యవాదములు తెలుపుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ ఆటో కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారిసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షునిగా నెమ్మాది గురుస్వామి, కార్యదర్శిగా మేకపోతుల మోహన్, కోశాధికారిగా బెల్లంకొండ పిచ్చయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బెజవాడ లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నాగారం 08 (ప్రభాతవార్త)



నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన పరేపాటి శివకుమార్ రూ.49000, కడారి మహేశ్వరి రూ.22000ల సిఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు మంజూరు కాగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తన నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని అన్నారు. అనారోగ్యం బారిన పడిన పేదవారికి సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తిగుళ్ల ప్రశాంత్, వార్డు మెంబర్లు కంమగట్ల లింగయ్య, అవిలయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి బూత్ కమిటీల ఎన్నిక

నాగారం 08 (ప్రభాతవార్త)



భారత రాష్ట్ర సమితి పార్టీని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసమే బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా, పసునూరు గ్రామాల్లో వేరువేరుగా బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు పోదిల రమేష్, దోమల బాలమల్లు, సర్పంచ్‌లు కుంభం కరుణాకర్, వేల్పుల సాలయ్య, ముకుందారెడ్డి, కన్నెబోయిన మల్లేష్, వేణుగోపాల్‌రెడ్డి, విజయ్, సతీష్, వెంకన్న, పంది శ్రీను, కోట సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

నడిగూడెం, మే 8 (ప్రభాతవార్త)

మండలంలోని సిరిపురం గ్రామంలో జంపాల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్,



ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ మొక్కా లక్ష్మీబిణ భిక్షపతి, తెర సాంస్కృతిక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పోరేట్ స్థాయిలో పేదలకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శెట్టి జ్యోతి సతీష్, ప్రధానోపాధ్యాయులు శౌరి, రమేష్, నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, చలపతి, జనార్ధన్, శెట్టి వెంకటనారాయణ, కస్తూరి లక్ష్మయ్య, యలగొండ శ్రీహరి, కాంపాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జెపిఎస్‌లను రెగ్యులర్ చేయాలి

*శాలిగౌరారం 08 ప్రభాతవార్త*

జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమనే రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో జెపిఎస్, ఓపిఎస్‌లు చేస్తున్న సమ్మె 11వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదికి నాలుగు సంవత్సరాలు ప్రొబిషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న వారితో పాటు మిగతా వారిని కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వీరి కృషి వల్లనే జాతీయస్థాయిలో రాష్ట్రానికి 79 జాతీయ అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 9355 మంది



జెపిఎస్, ఓపిఎస్‌లను క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారించి రెగ్యులర్ చేయాలని విధి నిర్వహణలో చనిపోయిన కార్యదర్శుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నరేందర్, సయ్యద్, బాలరాజు, వాణి, వెంకన్న, రాజేందర్, అంజలి, అనిల్, శ్రీకాంత్, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

*శాలిగౌరారం 08 ప్రభాతవార్త*

ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిర్మలాయినిగూడెంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నందున రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. తడిసిన ధాన్యంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్కడే జల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ధాన్యాన్ని తేమశాతం



లేకుండా చూసి త్వరగా తూకం వేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు చామల సుదర్శన్‌రెడ్డి, పడాల రమేష్, రైతులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి బాలుడు మృతి

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీకి చెందిన చెన్నబోయిన వీరయ్య మంజుల కుమారుడు బన్ని(10) స్నేహితులతో కలిసి సోమవారం ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వేసవికాలం సెలవులు ఉన్నందున మామ ఊరైన జానకిపురం వెళ్లి సరదాగా స్నేహితులతో చెరువులోకి వెళ్లి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వీరయ్య మంజులకు ఇద్దరు అమ్మాయిలు, ఒక బాబు బాబు చిన్నవాడు ఈతకు వెళ్లి చనిపోవడంతో తల్లిదండ్రులు,



కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా విలపిస్తున్నారు. వారి వేదనను చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు.

# ఘనంగా గొంగిడి జన్మదిన వేడుకలు

*గుండాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.ఖలీల్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కృషితోనే అన్నారు. గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదినం వేడుకలు మండలంలో పండుగ వాతావరణం జరుపుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, మోత్కూరు మార్కెట్ వైస్ ప్రెసిడెఎంట్ మూగల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గడ్డమీద పాండరి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సరుద్దీన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, ఎంపిటిసి మహేష్, అల్డ డైరెక్టర్ ఇమ్మడి దశరథ, సర్పంచులు పాల అబ్బులు, దార సైదులు, నాయకులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, కోల్కొండ రాములు, చిందం ప్రకాష్, పురుగులమచ్చ గిరి, లక్ష్మయ్య, వెంకన్న, బొబ్బలి సోమిరెడ్డి, జంపాల కొమురయ్య, పిట్టల పూర్ణచందర్, సోమన్న, బోయిని రాంమల్లు, మోగులాల్, సోషల్ మీడియా కో కన్వీనర్ మొగిలిపాక రవి, శ్రీనివాస్, గడ్డమీది మహోదయ, అట్లా రంజిత్‌రెడ్డి, నగేష్, పరశురాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# హైలెవల్ కల్వర్ట్ స్లాబ్ పనులు పరిశీలించిన గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*



మండలంలోని మానాయికుంట గురజాల మూసీవాగుపై నిర్మాణం పూర్తి అయిన బ్రిడ్జి ఇరువైపులా అప్రోచ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం మానాయికుంట దగ్గర హైలెవల్ కల్వర్ట్ స్లాబ్ పనులు చేస్తున్నారు. అటుగా వెళ్తున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు పనులను పరిశీలించారు. రోడ్డు త్వరగా పూర్తి చేస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ .. 2006 నుండి బ్రిడ్జి కోసం ఉద్యమాలు చేసామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక నిధులతో బ్రిడ్జి పూర్తి కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఆర్ అండ్ బీ డీఈ షహానాజ్ త్వరలో రోడ్డు పూర్తి చేస్తాం కరెంటు హైటెంక్షన్ లైన్ తొలగింపునకు డీడీ విద్యుత్ అధికారులకు అందజేశాం అని తెలిపారు. ఈ రోడ్డు పూర్తి అయితే ప్రజలకు సౌకర్యవంతంతో పాటు నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, వరంగల్ జిల్లాలకు దూరభారం తగ్గనుంది. పనులు పరిశీలించి వారిలో ఆర్ అండ్ బీ ఏఈ లింగయ్య, వర్క్ ఇన్స్‌పెక్టర్, సిబ్బంది ఉన్నారు.

# లారీలు పంపాలని తహశిల్దార్‌ను కోరిన రైతులు

*నార్కట్‌పల్లి, మే 8 ప్రభాతవార్త*

తమ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు నింపి పెట్టి రోజులు గడుస్తున్నా లారీలు రాక వాటిని మిల్లులకు తరలించడంలేదని , వెంటనే లారీలు వచ్చే ఏర్పాటు చేయాలంటూ నార్కట్‌పల్లి మండల తహశిల్దార్‌కు మాండ్ర గ్రామ రైతులు తమ సమస్యలను విన్నవించుకున్నారు.సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయంలో వారు ఆయనకు తమ సమస్యను తీర్చాలని కోరారు.దీనిపై ఆయన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ రైతులు , నాయకులు దొండ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలోకి భారీ చేరికలు

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం దయ్యంబండ తండా నాయకులు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రమేష్, మాజీ పాల డైరీ చైర్మన్ వాంకుడోతు గణేష్, గ్రామ నాయకులు వాంకుడోత్ నవీన్, వాంకుడోత్ పాండు, వాంకుడోత్ లచ్చు, వాంకుడోత్ బానియా, వాంకుడోత్ వెంకటేష్, మాడోత్ శ్రీను, మాడోత్ రాజు, మాడోత్ మహేందర్, మాడుగుల నర్సింలు, మాడోత్ నరేష్, మాడోత్ లింగ తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజేపీ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వాంకుడోత్ సాయికుమార్, వార్డు మెంబర్‌లు లచ్చిరాం, రాము, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధిగ్రస్తులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

*మోత్కూరు, ప్రభాతవార్త :*



ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మోత్కూరులో యూత్ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వ్యాధిగ్రస్తులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జీ.లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ .. రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హన్రీ డూన్ హంట్ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనేక దేశాలలో ఉన్న రెడ్‌క్రాస్ సంస్థ ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా సేవలందించడం ఆపదలో ఉన్న వారికి చేయూతన్విడం, రక్తదాన శిభిరాలు నిర్వహించి రోగులకు అందజేయడం, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ముఖ్యంగా తమ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ యూత్ వింగ్ జిల్లా అధ్యక్షులు బీసు మత్స్యగిరి, దశరథ, లోడ మహేష్, మనోజ్, శివ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి బాలుడు మృతి

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి గ్రామానికి చెందిన చెన్నబోయిన వీరన్న పిల్లలు కుమారుడు చెన్నబోయిన మనోజ్‌కుమార్, కుమార్తెలు ప్రణవి, వైష్టవి వేసవి సెలవులకు అమ్మమ్మ ఇంటికి అనగా జానకిపురానికి ఆదివారం వచ్చారు. మేనమామతో అతని కొడుకు బన్నీతో కలిసి చెరువులో ఈత కొట్టడానికి జానకీపురం గ్రామ చెరువుకు వెళ్ళారు. ఆ సమయంలో వీరన్న కుమార్తెలు, అతని బావ పిల్లలు చెరువులో ఈత కొడుతుండగా అతని కుమారుడు చెరువు ఒడ్డున కూర్చొని వారిని చూస్తున్న సమయంలో దురదృష్టవశాత్తు చెరువులో జారిపడిమృతిచెందాడు. ఈ ఘటనపై అడ్డగూడూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై జీ.ఉదయ్‌కిరణ్ తెలిపారు.

# ఎన్‌టిఆర్ అవార్డుకు నిజమైన అర్హుడు గుంటి పిచ్చయ్య

*మఠంపల్లి మే 8 ప్రభాతవార్త*

ఎన్‌టిఆర్ అవార్డుకు నిజమైన అర్హుడు గుంటి పిచ్చయ్య అని పాడుతా తీయగా హైద్రాబాద్ సిటి టివి కళాకారులుశశాంక్, అమెరికా రిటైర్డ్ సర్వేశ్వరరావు, శారద కళానికేతన్ అధ్యక్షుడు రాంబాబు అన్నారు. శ్రీశారద కళానికేతన్‌హైద్రాబాద్ నందు మూడురోజులపాటు ఎన్‌టి.రామారావు కళా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలోమండలకేంద్రానికి చెందిన కళాకారుడు గుంటి పి చ చ్చయ్య పలు ఎన్‌టిఆర్ ప్రదర్శనలను స్టేజీపై ప్రదర్శించారు. ఎంతో మంది కళాకారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గుంటి పిచ చ్చయ్య నటనకు నిర్వాహకులు ఎన్‌టిఆర్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాడుతా తీయగా ఫేమ్ రాజాబాబు మాట్లాడుతూ గుంటి పిచ చ్చయ య్య తిరుపతి శ్రీకళావేదికపై ఇచ్చిన ప్రదర్శనలు నర్సరావుపేటలో ఎన్‌టి.రామారావు ఉత్సవాలలో గుంటి పిచ చ్చయ్య చేసిన రామారావు ప్రదర్శనలు ఎందరినో ఆకట్టుకున్నాయని, ఆయన కళల పట్ల చేస్తున్న పలు కార్యక్రమాలు ఎందరో ప్రశంసించారని ఈ అవార్డ్‌కు ఆయనే నిజమైన అర్హుడని వారన్నారు. ఎన్‌టిఆర్ అవార్డు అందజేసి శాలువాతో



ఘనంగా సత్కరించి మెమోంటో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు తడకమళ్ల రాంచంద ర్‌రావు, సంగీత నాటక అకాడమీ చైర్మన్ దీపికారెడ్డి, సాహిత్యనాటక అకాడమీ చైర్మన్ జూలూరి రవిశంకర్ అభినం దించిన వారిలో ఉన్నారు.

## విఓఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

*తిప్పర్తి, మే 08, ప్రభాతవార్త:*





గత 22 రోజులుగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న విఓఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. సోమవారం ఐకెపి విఓఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో గత 22 రోజులుగా జరుగుతున్న సమ్మెకు మద్దతుగా సిఐటియు మండల సమన్వయ కమిటి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా ప్రజలకు అందించడంలో విశేష కృషి చేస్తున్న ఐకెపి విఓఏలను పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పది లక్షల ప్రమాద భీమా సౌకర్యం అర్హత కలిగిన వారికి పదోన్నతి కల్పించాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి మన్నె భిక్షం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎంపిటిసి పల్లె ఎల్లయ్య, బిజెపి మండల అధ్యక్షులు వినయ్ కుమార్ మాట్లాడుతూ విఓఏల పోరాటానికి మద్దతు తెలియజేస్తున్నామన్నారు.వారి పోరాటంలో ప్రత్యేక్షంగా ప్రజలను భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పోలగాని యాదమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ధనమ్మ, రైతు సంఘం మండల నాయకులు చనగోని వెంకన్న, జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం నాయకురాలు రేణుక, నర్మదా గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్‌ల మండల నాయకులు పురుషరాములు, విఓఏలు మంత్రాల మంగమ్మ, కోటిరెడ్డి, వసంత, మల్లయ్య, రుమానా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన జూనుత్ల ఉపసర్పంచ్ కూర శ్రీను

*గుర్రంపోడ్, మే 08, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల పరిధిలోని జూనుత్ల గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ కూర శ్రీను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ నాయకత్వంలో పని చేయడానికి నేడు ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మక్కపల్లి సర్పంచ్ బాల్‌రెడ్డి, సుల్తాన్ పురం సర్పంచ్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, మండల యువ నాయకులు కంచర్ల హరీష్ రెడ్డి, బొల్లం నరసింహ, మారపాక వెంకటయ్య, వాకిటి చక్రవర్తి, సోసల్‌మీడియా మండల అధ్యక్షులు మర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్యేకు వివోఏల వినతి

*తిపురారం,8మే, ప్రభాతవార్త*



చాలీచాలని వేతనంతో ఉద్యోగ భద్రత లేక విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలు , న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి తమ సహకారం అందించాలని వివోఏల మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే నోముల భగత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మీ సమస్యల పట్ల సానుకూలంగా ఉందని 2014 ముందు ఉన్న వేతనాలను ముఖ్యమంత్రి ప్రకటించిన పిఆర్సీతో పెరిగాయని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కొండల్ జ్యోతి ,పుష్పలత,శిరీష, ధనలక్ష్మి, అనిత , తదితరులు ఉన్నారు. అదేవిదంగా గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ ప్రతినిధులుగా కీలక పాత్ర పోషిస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని జెపిఎస్, ఓపిఎస్ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయం అందేలా కృషిచేస్తామని ఎమ్మెల్యే అన్నారు.సమ్మె పరిష్కారం కాదని, ప్రజా సేవలో మీరు కూడా భాగస్వాములే అని ,ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకుండా విధులకు హాజరైతే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఉపేందర్, సతీష్‌రెడ్డి, , పరందాములు, మాతంగి ప్రసాద్, మదన్‌మోహన్, అనూష, జ్యోతి , తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు టీకాలు వేయించాలి

*చిట్యాల, మే 8 ప్రభాతవార్త*

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూమిపై మొలకెత్తిన మొలక గడ్డిని జీవాలు తినడం వలన చిటిక వ్యాధి బారిన పడి జీవాలు మరణించే అవకాశాలు ఉన్నాయి. దీని నివారణ కోసం పశు వైద్యశాలల్లో ఈటి వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది. జీవాల పెంపకందారులు వెంటనే పశు వైద్య అధికారులను సంప్రదించి వ్యాక్సినేషన్ చేయించుకుని జీవాలను కాపాడుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య తెలిపారు.

## నిరుద్యోగ సంఘర్షణకు భారీగా తరలిన శ్రేణులు

*కట్టంగూర్, మే 5 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే ప్రియాంకాగాంధీ సభకు మండలం నుంచి కా ంగ్రెస్‌పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండలకేంద్రంలో జరిగే ర్యాలీకి కా ంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున యువతను సమీకరించి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు పెద్ది సుక్కయ్యగౌడ్, చెరుకు సైదులు, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మాద లింగస్వామి, పట్టణ కా ంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, సుధాకర్‌రెడ్డి, చింత వెంకట్‌నర్సు,జిల్లా యువజన కా ంగ్రెస్‌నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, బండారు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్,ఎమ్మెల్యే చిరుమర్తి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

*కట్టంగూర్, మే 8 ప్రభాతవార్త*



ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేసే ప్రభుత్వం బిఆర్‌ఎస్ ప్రభుత్వమని జడ్పీటిసి తరాల బలరామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో మండలపార్టీ ఆధ్వర్యంలో మూడు నియోజకవర్గాల రైతులకు నీరందించే బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు కల సాకారమైన వేళ సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రాజెక్టు పూర్తికి సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి కంకణబద్ధుడై ప్రాజెక్టును పూర్తి చేసి ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేశారన్నారు.ఈసందర్భంగా సిఎం కెసిఆర్‌కు,మంత్రులకు, ఎమ్మెల్యే చిరుమర్తికి మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిన్నపాక పరశురాములు, మేకల రమేష్, పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీనివాస్,పులిగిల్ల వెంకన్న, జీడిపెల్లి ఉపేందర్‌రెడ్డి, రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, మునుగోటి ఉత్తరయ్య, పోగుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

*తిపురారం,8మే, ప్రభాతవార్త :*




మండలంలోని అల్వాల్‌పాడు సర్పంచ్ చెవుల రామయ్య సోదరుడి భార్య వెంకటమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో బాధిత కుటుంబాన్ని సోమవారం నాగాంర్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఆర్ ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, పామోజు వెంకటాచారి, రాయినబోయిన వెంకన్న యాదవ్, ఇండ్ల నాగరాజు, శీలం వెంకటేశ్వర్లు, చిన్న మట్టయ్య, వెంకన్న, నగేష్, వలరాజు, ఆవు శీను, తదితరులు ఉన్నారు.

# బీడీ కార్మికుల సమస్యను పార్లమెంటులో లేవనెత్తుతా

**- కేంద్ర పాడి, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల**

*ముధోల్, ప్రభాతవార్త :*

తెలంగాణలో ఉన్న బీడీ కార్మికుల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతానని కేంద్ర పాడి, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల తెలిపారు. సోమవారం భైంసా పట్టణంలో పార్లమెంట్ ప్రవాస్ యోజన కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు అన్ని సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. సమస్యలు తీరాలంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చాలని అన్నారు. గంగపుత్రులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం గంగపుత్రులకు అందించే పథకాలు అందడం లేదని తెలిపారు. ప్రధానమంత్రి మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.20 వేల కోట్లు అందజేశారని గుర్తు చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన అమలు చేయడం లేదని వాపోయారు. బాసర గోదావరి నది వద్ద వేధ భారతి పీఠం చేపట్టిన



కార్యక్రమం భారతదేశంలోనే గర్వకారణమని అన్నారు. భైంసా పట్టణానికి వచ్చిన కేంద్ర మంత్రిని బీజేపీ నాయకఉలు ఘనంగా స్వాగతం పలికారు. చెక్‌పోస్టు నుంచి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, పార్లమెంట్ ప్రభారి అల్జాపూర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, జిల్లా ప్రభారి మహేష్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి గంగాధర్, ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, కోర్ కమిటి సభ్యులు మోహన్‌రావు పటేల్, రామారావు పటేల్, ఓం ప్రకాష్ లడ్డా, నారాయణరెడ్డి, రవిపాండే, రాజశేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యం అందించి రోగి ప్రాణాలు కాపాడిన డా.రమేష్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని అంబారిపేట్ గ్రామానికి చెందిన రమ అనే మహిళ ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి దాదాపు 50 శాతం వరకు కాలి పోవడం జరిగింది. వెంటనే ఆమెను స్థానికులు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడి వైద్యులు ఆమె బ్రతకడం చాలా కష్టమని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్‌లో గల ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్‌రెడ్డి సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్ నందు డాక్టర్ రమేష్‌రెడ్డి(ఎంఎస్) రోగి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని పేషెంట్‌కి ఉచితంగా వైద్యం అందిస్తామని మాట ఇచ్చి రూ.1,75,000 రూపాయల వైద్యాన్ని ఉచితంగా చేసి ఆమె ప్రాణాలను కాపాడారు. వైద్యులు చేసిన సేవకు పేషెంట్ కుటుంబ సభ్యులు, బంధువులు డాక్టర్ రమేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వారంలోగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తాం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



అర్హులైన జర్నలిస్టులకు రెండవ దఫా అక్రిడేషన్ కార్డులను వారం రోజుల్లోగా అంద జేస్తామని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. సోమ వారం రోజున టీ య ూ డ బ్ల్యు జే (ఐజెయు) జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అర్హులైన జర్నలిస్టులకు 9 నెలలు గడుస్తున్నా రెండవ దఫా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయలేదని, కలెక్టర్ చొరవ తీసుకుని అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండూరు రవీంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్యలు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ వారంలోగా అక్రిడేషన్ కార్డులు అందజేస్తామని హామీనిచ్చారు. ఇందులో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్, కోశాధికారి ప్రశాంత్, కార్యదర్శులు రషీద్ ఆలం, సట్ల హన్మాండ్లు, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## ప్రజాఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయవద్దు

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదుల విభాగంలో ప్రజల నుంచి స్వీకరించిన ధరఖాస్తులపై అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని, వచ్చిన వెంటనే పరిష్కరించే దిశగా చూడాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న సమయంలో సంబంధిత శాఖల అధికారులను వెంటనే పిలిచి వీరి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని నలు మూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ ముందుకు తీసుకువచ్చారు. ఈ ప్రజావాణిలో మొత్తం 42 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జిల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జోగురామన్న

*ఆదిలాబాద్,ప్రభాతవార్త:*



వర్షాకాలం సమయంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడం కష్టతరంగా మారుతుందని, ప్రజలకు కొత్త ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున వర్షాకాలం పూర్తయిన తర్వాత అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభిస్తే ఇక్కట్లు ఉండవని అధికారులు సూచిస్తున్నట్లు ఎమ్మెల్యే జోగురామన్న తెలిపారు. సోమవారం తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని ఆయా శాఖల అధికారులతో ఆయన కలిసి పరిశీలించారు. వారితో కలిసి పనుల విషయమై సుదీర్ఘంగా చర్చించారు. సుందరయ్యనగర్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిరాటంకంగా కొనసాగనుండగా, అండర్ బ్రిడ్జి విషయానికి వచ్చేసరికి మాత్రం వర్షాకాలంలో ఎక్కువ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున వానలు తగ్గుముఖం పట్టిన తర్వాతనే పనులను ప్రారంభిస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని అధికారులు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడారు. వివిధ శాఖల సమన్వయంతో రైల్వే వంతెనల నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, అశోక్ స్వామి, పందిరి భూమన్న పాల్గొన్నారు.

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :*



స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొరకు దరఖాస్తులు వచ్చినందున బూత్ స్థాయి అధికారులతో స్థానికంగా విచారణ చేసి నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, వచ్చే ఎన్నికలకు పూర్తి స్థాయి ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర ఉంటుందని 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఓటరు వివరాలు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితా తయారు చేయడంలో రాజకీయ పార్టీల పూర్తి సహకారం అవసరమని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించి అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసీల్దార్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, ఎన్నికల డిటి జితేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదవేరావు**

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలో గల ఎల్లాగౌడ్ తోటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమ ంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలో గల ఎల్లాగౌడ్ తోటలోని ప్రభుత్వం ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కిడ్ని సంబంధిత వ్యాధి గ్రస్థులకు అందిస్తున్న డయాలసిస్ ప్రభుత్వం 2 బదిలీలుగా అందించడం జరుగుతుందని,మూడు బదిలీలుగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్య సేవల కోసం వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవరించాలని అధికారులను సూచించారు. అనంతరం కాగజ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ఓటరు జాబిత ప్రక్రియ నిర్వహణ సంబంధిత రికార్డులను పరిశీలించి ఓటరు నమోదు, సవరణ నిమిత్తం వచ్చిన దరఖాుస్తలను భద్రపర్చాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విద్యావతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

*ముధోల్, ప్రభాతవార్త :*



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారిని కేంద్ర పశు సంవర్ధక, పాడి పరిశ్ర మల మంత్రి పురు షోత్తం ఖోడా భా య్ రూపాయల సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు, అమ్మవారి శేష వస్త్రాన్ని అందించి అమ్మవారి ఆశీర్వచనాలు అందించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, బీజేపీ సీనియర్ నాయకులు రామారావు పటేల్ మంత్రికి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి శాలువతో సన్మానించారు. ఇందులో ఆలయ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మండలస్థాయిలో ప్రజావాణి ఎప్పుడో?

### కరోనాతో నిలిచిపోయిన ప్రజావాణి
### ఫిర్యాదులు ఇచ్చేందుకు వ్యయ ప్రయాసాలకు గురవుతున్న ప్రజలు
### మండల కేంద్రంలో పున:ప్రారంభించాలని విజ్ఞప్తి

*శాలిగౌరారం 08 ప్రభాతవార్త*

మండలస్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి(గ్రీవెన్స్ డే)కు స్పందన కరువైంది. రెవెన్యూ, న్యాయపరమైన వివాదాలకు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి తాగునీటి సమస్య, రోడ్ల ఇతర చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు మండల కేంద్రంలో ప్రజావాణిలో సమస్యలు మండలస్థాయిలోనే పరిష్కారమయ్యే విధంగా ప్రభుత్వం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) నిర్వహించేవారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తహసీల్దార్, ఎంపిడిఓ, పోలీస్, వైద్య, విద్య తదితర శాఖలకు సంబంధిత మండల అధికారులు విధిగా హాజరై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేవారు. రెండు సంవత్సరాలుగా కరోనా మహమ్మారి కారణంగా మండలస్థాయిలో నిర్వహించే ప్రజావాణి నిలిచిపోయింది. దీంతో జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు విధిగా హాజరై ప్రజల నుంచి వచ్చే గ్రీవెన్స్ ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు హాజరవుతున్నారు. ఫిర్యాదుదారులు జిల్లా కేంద్రానికి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. చిన్న చిన్న సమస్యలు సైతం ప్రజలు మారుమూల గ్రామాల నుంచి వచ్చి అధికారులకు తమ సమస్యలపై ఫిర్యాదులను ఇచ్చేందుకు వ్యయ ప్రయాసాలకు గురవుతున్నారు. ఫిర్యాదు ఇచ్చిన ఫిర్యాదు పరిష్కరించాల్సిన అధికారికి పంపుటకు ప్రస్తుతం ఏడు రోజుల నుంచి పది రోజుల వరకు సమయం వృధా అవుతుంది. ఆయా ఫిర్యాదులను వారు పరిష్కరించుటకు మూడు నెలల నుంచి ఆరు నెలల సమయం పడుతుంది. ఫిర్యాదుదారులు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ పదే పదే తిరగాల్సి వస్తుందని అంటున్నారు. అదే మండలస్థాయిలో అయితే సమయం వ్యయ ప్రయాసం కలిసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా మండే ఎండల్లో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి రావాలంటే ప్రజా రవాణా కష్టాలు కూడా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మండలస్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## నారాయణమ్మ టెక్నాలజీ సంస్థ యాజమాన్యంతో జిల్లా కలెక్టర్ ఒప్పందం

*భువనగిరి, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యాశాఖకు టెక్నికల్ సపోర్ట్ చేయుటకు జీ.నారాయణమ్మ టెక్నాలజీ సంస్థల అధికారులతో కలెక్టర్ పమేలాసత్పత్తి ఎంవోయూ కుదుర్చుకున్నారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నారాయణమ్మ టెక్నాలజీ సంస్థల చైర్మన్ శ్రీవిద్య అధికారులతో సమావేశమై సుదీర్ఘంగా టెక్నాలజీపై చర్చించారు. భవిత సెంటర్లలోని సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లలకు ఉపయోగపడే కృత్యాలు, ఇంటర్మీడియట్ శాఖలోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు బేసిక్ కంప్యూటర్ ట్రైనింగ్ సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవడంపై అటల్ టింకరింగ్ ల్యాబ్స్ వాడకంపై రాబోయే విద్యా సంవత్సరంలో సంబంధిత పాఠశాలలో నిర్వహణ గురించి సమావేశంలో చర్చించారు. ఈ నెల 10 నుండి జిల్లాలో కంప్యూటర్ ట్రైనింగ్‌ను ప్రారంభించాలని జీఎన్ఐటీఎస్ వారిని కలెక్టర్ కోరారు. ఈ అవకాశాన్ని ఇంటర్మీడియట్ శాఖ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జీ.నారాయణమ్మ టెక్నాలజీ సంస్థల చైర్మన్ శ్రీవిద్య, వారి సంస్థల అధికారులచే యాదాద్రి జిల్లా కలెక్టర్ విద్యాశాఖకు టెక్నికల్ సపోర్ట్ చేయుటకు ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూ .. వచ్చే బుధవారం జిల్లాలో కంప్యూటర్ ట్రైనింగ్‌ను మొదలు పెట్టాలని, జీఎన్ఐటీఎస్ వారికి సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ .. జిల్లాలో 6 స్కూల్స్‌కు అటల్ టింకరింగ్ లాబ్స్ మంజూరు అయ్యే మెటీరియల్ కూడా సప్లై కావడం జరిగిందని వాటిని వినియోగంలోకి తీసుకుని రావడానికి జీఎన్ఐటీఎస్ సహకారం అందించడం చాలా సంతోషం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి రమణి, జిల్లా విద్యశాఖ అధికారి ప్రశాంత్‌రెడ్డి, యాదగిరిగుట్ట ఎంఈవో కృష్ణ, సెక్టోరియల్ అధికారిని ఆండాల్ తదితరులు పాల్గొన్నారు

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*కట్టంగూర్, మే 8 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి మండలంలోని ఎరసానిగూడెంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ కంటిచూపు సమస్యతో బాధపడేవారు పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందవచ్చునని సూచించారు. ప్రజలఆరోగ్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక పరికరాలను సమకూర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, పేదలు తమతమ పనులలో నిమగ్నమై తమ కంటిసమస్యలను పరిష్కరించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితిని గమనించిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్లి కంటిపరీక్షలు నిర్వహించివారి కంటి సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమైన మందులు, కంటిఅద్దాలు అందించాలనే ఉద్దేశ్యంతో కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 100రోజులుపాటు నిర్వహించనున్న ఈకంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, సర్పంచి సిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి, పామన్‌గుండ్ల సర్పంచి, బిఆర్ఎస్ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, ఎంపిటిసి ఎడ్ల పురుషోత్తంరెడ్డి, ఉపసర్పంచి వెంకన్న, ముప్పిడి సింహాద్రి, కె.ఆంజనేయులు, కె.గట్టయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీపాద సత్యనారాయణచారి, సిబ్బంది పాల్గొన్నారు.

## డిండిలో ఎంపిపికి వినతి

*డిండి, మే 8 ప్రభాతవార్త*



తాము గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వాపోయారు. ఈమేరకు సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఎంపిపి మాధవరం సునీతాజనార్ధన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈకా ర్యక్రమం లోవేణు, హరి, ,శిరీష, నవ్య, శ్రీను, వాసు, గిరి, శ్రీను, రాము ,రహీమ్ ,సూర్య, రమేష్ ,సతీష్, కృష్ణ, విప్లవరెడ్డి, శ్రీను వా సు, ఉపే ందర్, సతీష్, విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన నృసింహుని తిరుకళ్యాణ మహోత్సవాలు

### - ఘనంగా స్వామివారికి పవళింపుసేవ

*మఠంపల్లి మే 8 ప్రభాతవార్త*



ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి తిరుకళ్యాణ మహోత ్సవాలు సోమవారం పవళింపు సేవకార ్యక్రమంతో ఘనంగా ముగిసాయి. ఈనెల 3వ తేది నుండి ఉత్సవాలు ప్రారంభమయా ్యయి. సోమవారం ఉదయం ఆలయంలో స్వామివారికి ద్వాదశ సేవలు, శృంగారడోలోత్సవం (పవళింపుసేవ) కార్య క్రమాన్ని జాన్‌పాడ్ వాస ్తవ్యులు కీ.శే.నెల్లూరి సైదయ్యగారిచే నిర్మాణం గావించబడిన అద్దాల మండపంలో వారి కుటుంబ సభ ్యలచే పవళింపు సేవ కార్య క్రమాన్ని అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా పవళింపు సేవా కార్యక్రమాలు జరిపించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలలో పాలొ ్గని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర ్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఆలయ కార ్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్దిదారులే ప్రచారకర్తలు

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

*త్రిపురారం,8మే, ప్రభాతవార్త :*



ప్రభుత్వ పథకాల లబ్దిదారులే ప్రచారకర్తలు అని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలవల్ల లబ్ది పొందేవారే ఆయా పథకాలపై విస్తృత ప్రచారకర్తలుగా పనిచేయాలని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోరైతు వేదికలో తహసీల్దార్ కెసి ప్రమీల అధ్యక్షతన జరిగిన కళ్యాణ లక్షినమ షాదిముబారక్ చెక్కుల పంపిణిలో భాగంగా 79మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలపై ఎప్పుడైనా తనను సంద్రించవచ్చుని, ప్రజా సేవకే తన జీవితం అంకితం అని అనఅ్నరు. కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలలో వివక్ష చూపుతున్నప్పటకీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కొనసాగిస్తుందని అన్నారు. ఎన్నికలమందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని , పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్‌పిటిసి ధనావత్ భారతి, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, పామోజు వెంకటాచారి, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఏఆర్ఐ ఝాన్సీ నాయకులు ధూళిపాల రామచంద్రయ్య, ముడుపు వెంకటేశ్వర్లు, సర్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బాల్తి పద్మశ్రీనివాస్, సుశీల్‌నాయక్, కలగాని శ్రవణ్, మద్దూరు శ్రీనివాస్, గజ్జెల కోటిరెడ్డి, దాసరి అడవయ్య, జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి, ,జెడ్‌పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు ఎంపిటిసిలు అంబటి రాము, రవి, మండల పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు మాద ధనలక్ష్మి, సైదులు, ఏఎంసి డైరెక్టర్లు దైద రవి, తిక్కనపల్లి నాగరాజుయాదవ్, వెంకటేశ్ , జనరల్ శ్రీనివాస్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.